జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 17, అక్టోబర్ 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం

# అభివృద్ధికి 6 పాలసీలు!

## కేబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



**అమరావతి, మహానాడు:**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన కేబినెట్ సమావేశం బుధవారం జరిగింది. సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం కొత్తగా ఆరు పాలసీలను తీసుకురావాలని నిర్ణయించామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఈకొత్త విధానాలు రానున్న రోజుల్లో రాష్ట్ర అభివృద్ధిలో గేమ్ ఛేంజర్‌గా తయారవుతుందన్నారు. ఏపీ ఇండస్ట్రీయల్ డెవలప్‌మెంట్ పాలసీ 4.0, ఏపీ ఎంఎస్ఎమ్ఈ ఎంటర్‌ప్యూనర్ డెవలప్‌మెంట్ పాలసీ 4.0, ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ 4.0, ఏపీ ఎలక్ట్రానిక్ పాలసీ 4.0, ఏపీ ఇండస్ట్రీయల్ పార్క్ పాలసీ 4.0, ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ, గ్రీన్ ఎనర్జీ 4.0 పాలసీలను తీసుకొస్తున్నామన్నారు. త్వరలో మరికొన్ని పాలసీలను తీసుకువస్తామన్నారు. ఐటీ, టూరిజానికి సంబంధించిన పాలసీలను తీసుకొస్తామన్నారు. ఒకేసారి ఆరు విధానాలను తీసుకొచ్చామన్నారు. కొత్త పాలసీలపై ఎంతో కసరత్తు చేశామన్నారు.

ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పించడమే లక్ష్యంగా కొత్త పాలసీలను తెస్తున్నామన్నారు. జాబ్ ఫస్ట్ పేరుతోనే అన్ని పాలసీలను రూపొందిస్తున్నామని చంద్రబాబు వెల్లడించారు. గతంలో చేసిన పాలసీల్లో ఎంత మొత్తంలో పెట్టుబడులు వచ్చాయని అడిగేవారని, తాము కొత్తగా తీసుకొస్తున్న పాలసీలో ఎంత మందికి ఉద్యోగాలు ఇస్తున్నామనే విషయాన్ని చూస్తున్నామన్నారు. ఉద్యోగాలకు, ఉపాధి, చదువుకున్న పిల్లల భవిష్యత్తు కోసం తమ ప్రభుత్వం కొత్త విధానాలు రూపొందిస్తుందన్నారు. ఏపీ యువత థింక్ గ్లోబల్లీ, యాక్ట్ గ్లోబల్లీ అనే నినాదంతో ముందుకు వెళు_న్నామన్నారు.

నాలెడ్జ్ ఎకనమీలో ప్రపంచానికి సేవలు అందిచడంతో పాటు ఉపాధి కల్పించడమే కాకుండా డబ్బులు సంపాదించే మార్గం వచ్చిందని, అందుకే వన్ ఫ్యామిలీ.. వన్ ఎంటర్‌ప్యూనర్ నినాదంతో ముందుకెళ్తున్నామని చంద్రబాబు తెలిపారు. యువత ఉద్యోగాలు చేయడం కాదని, ఉద్యోగాలు కల్పించే వ్యక్తులుగా మారాలన్నారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటుచేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఉత్తరాంధ్రలో విశాఖపట్టణం, ఉభయ గోదావరి జిల్లాలకు రాజమండ్రి, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో విజయవాడ లేదా గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరుకు తిరుపతి, కడప, అనంతపురం, కర్నూలుకు సంబంధించి అనంతపురంలో ఇన్నోవేషన్ హబ్‌లు ఏర్పాటుచేస్తామన్నారు. ప్రధాన కేంద్రం అమరావతిలో ఉంటుందని.. మిగతా ఐదు జోన్లలో ఐదు కేంద్రాలను రతన్ టాటా పేరుతో ఏర్పాటుచేస్తామని చంద్రబాబు తెలిపారు.

### కీలక నిర్ణయాలు

ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ రూపకల్పనకు ఆమోదం

– ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ పాలసీ 4.0 (2024 – 2029) ఆమోదం

– ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ 4.0 (2024 – 2029) ఆమోదం

– ఎంఎస్ఎంఈ ఎంట్రప్రెన్యూర్ డెవలప్‌మెంట్ పాలసీ 4.0 (2024 – 2029) ఆమోదం

– 'ప్లగ్ అండ్ ప్లే' ఇండస్ట్రియల్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ 4.0 (2024–29)తో ఇండస్ట్రియల్ పార్కుల ఏర్పాటుకు సంబంధించి నూతన పాలసీ.

– ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్స్ పాలసీ 4.0 (2024 – 2029)కి ఆమోదం

– కృష్ణా జిల్లా మల్లవల్లిలోని ఇండస్ట్రియల్ పార్కుకు సంబంధించిన కొన్ని సమస్యలపై ఏపీఐఐసీ ప్రతిపాదించిన ప్రణాళికకు ఆమోదం

– దాదాపు 150 ఎకరాల్లో అందుబాటులో ఉన్న ప్లాట్లను 349 మంది కేటాయింపుదారులకు తిరిగి కేటాయించడంతో పాటు లేఅవుట్‌ను క్రమబద్ధీకరించడం.

– ఇండస్ట్రియల్ పార్కులో ప్లాట్ల రేట్లపై కేటాయింపు దారుల అభ్యర్థనను పరిగణలోకి తీసుకుంటూ ప్రభుత్వం గతంలోజారీచేసిన G.O.Ms.No.78 I&C Dept., Dt.19.05.2017లో నిర్ణయించిన మిగతా.. 2లో

## ఉచిత ఇసుకకు తూట్లు పొడిస్తే సహించను

- ఉచిత ఇసుక విధానంపై ఫిర్యాదులు
- 10 రోజుల్లో ఉచిత ఇసుక విధానంలో మార్పు రాకుంటే ఉపేక్షించం
- రవాణా ఛార్జీలు తప్ప లబ్ధిదారులకు మరెలాంటి ఛార్జీలు పడకూడదు
- అక్రమాలు జరగకుండా ఇంఛార్జ్ మంత్రులు బాధ్యత తీసుకోవాల
- గంజాయి బ్యాచ్కి సామాజిక సేవా శిక్షలు వేస్తే బాగుంటుందని పవన్ సూచన
- గంజాయి షీట్స్ తెరిస్తే బాగుంటుందని మంత్రుల సూచన
- 80 టన్నుల చెత్త తొలగించేందుకు చాలా సమయం
- ముఖ్యమంత్రి చంద్రబాబు ఆగ్రహం

**అమరావతి,మహానాడు:**

రాష్ట్రంలోని అన్ని వర్గాలకు అందుబాటులో ఉండే సదుద్దేశంతో ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక పాలసీకి



తూట్లు పొడిచేవారిని సహించేది లేదని సీఎం చంద్రబాబునాయుడు హెచ్చరించారు. ఆ మేరకు మంత్రివర్గ సమావేశంలో ఆయన విస్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా వ్యవహరించేవారు ఎంతటివారినైనా క్షమించనని స్పష్టం చేశారు. జిల్లాల్లో ఉచిత ఇసుక ప్రజలకు చేరువయ్యేలా, ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకునే బాధ్యతను మంత్రులు మిగతా.. 2లో

## మంత్రి నారా లోకేష్ చొరవతో శిశువుకు పునర్జన్మ!

- ప్రజాదర్బార్ విజ్ఞప్తికి స్పందించిన మంత్రి
- ప్రాణాపాయ స్థితిలో ఉన్న 14 రోజుల పసికందుకు వైద్యసాయం
- లోకేష్‌ని కలిసి కృతజ్ఞతలు తెలిపిన తల్లిదండ్రులు




**అమరావతి, మహానాడు:**

ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచేందుకు మంత్రి నారా లోకేష్ చేపట్టిన ప్రజాదర్బార్ 14 రోజుల పసికందుకు పునర్జన్మిచ్చింది. తమ బిడ్డ చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నాడని, వైద్య సాయం చేసి ఆదుకోవాలంటూ ప్రజాదర్బార్‌కు తరలివచ్చి వేడుకున్న ఆ తల్లిదండ్రులకు లోకేష్ భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సాయం అందించి పసికందు ప్రాణాలను కాపాడారు. ఎన్టీఆర్ జిల్లా, జగ్గయ్యపేటకు చెందిన చదల వెంకట మహేశ్వరరావుకు రెండో సంతానంగా మగ శిశువు జన్మించాడు. 14 రోజులకు శిశువు రాత్రిళ్లు ఏడుస్తుండటం, పాలుతాగకపోవడంతో సమీపంలోని ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స అందించారు. అయితే శిశువుకు ప్లేట్ లెట్స్ పడిపోయి పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం విజయవాడకు తీసుకెళ్లాలని వైద్యులు సూచించారు. దీంతో విజయవాడలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్సకు భారీగా ఖర్చవుతుందని తెలిపారు.

గిరిజన కుటుంబానికి చెందిన మహేశ్వరరావు ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రం కావడం, మరోవైపు కన్నబిడ్డకు మృత్యువు ముంచుకొస్తుండటంతో ఎటూపాలుపోని పరిస్థితి. దీంతో మిత్రుడి సలహా మేరకు గత నెల 27న అర్ధరాత్రి ఉండవల్లిలోని మంత్రి నారా లోకేష్ నివాసం వద్దకు చేరుకున్నాడు. ఆ రోజు ఉదయం నిర్వహించిన ప్రజాదర్బార్ లో మంత్రి లోకేష్ ను కలిసి మరో అయిదు నిమిషాల్లో తన బిడ్డ చనిపోతాడని, ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీంతో వెంటనే స్పందించిన మంత్రి లోకేష్ వైద్యానికి అవసరమైన మిగతా.. 2లో

## సజ్జలకు పోలీసుల నోటీసు

- నేడు విచారణకు హాజరుకావాలని మంగళగిరి పోలీసుల పిలుపు
- ఎన్టీఆర్‌భవన్‌పై దాడి కేసులో సజ్జలపై బిగిస్తున్న ఉచ్చు
- తాజాగా సజ్జలపై లుక్‌అవుట్ నోటీసు



**అమరావతి,మహానాడు:**

టీడీపీ కేంద్ర కార్యాలయమైన ఎన్టీఆర్‌భవన్‌పై వైసీపీ ముష్కరుల మూకదాడి కేసు వ్యవహారం కొత్త మలుపు తిరిగింది. ఈ కేసులో సూత్రధారిగా భావిస్తున్న నాటి ప్రభుత్వ సలహాదారు, వైసీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డికి మంగళగిరి పోలీసులు నోటీసులు పంపించారు. గురువారం విచారణకు మిగతా.. 2లో

## పల్నాడుకు మరో మహా రోడ్డు!

- కొండమోడు - పేరేచర్ల జాతీయ రహదారికి రూ. 881.61 కోట్లు
- ఎంపీ లావు కృష్ణ దేవరాయలు వెల్లడి
- కేంద్ర ప్రభుత్వానికి పల్నాడు ప్రజానీకం తరుపున ధన్యవాదాలు తెలిపిన ఎంపీ



**న్యూఢిల్లీ,మహానాడు:**

పల్నాడు జిల్లాలో కేంద్ర ప్రభుత్వం మరో మహా రోడ్డు నిర్మాణానికి రూ. 881.61 కోట్లు మంజూరు చేసిందని నరసరావుపేట ఎంపీ, తెలుగుదేశం పార్టీ(టీడీపీ) పార్లమెంట్ పక్ష నాయకుడు లావు శ్రీ కృష్ణ దేవరాయలు వెల్లడించారు. బుధవారం ఉదయం ఢిల్లీలో ఆయన మాట్లాడారు. పల్నాడు మిగతా.. 2లో



## హైదరాబాద్ నగర విస్తరణకు సకల చర్యలు

- హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెరిగితే నిర్మాణరంగం విస్తరిస్తుంది
- బిల్డర్ల సమస్యలను గౌరవించి పరిష్కరిస్తాం
- బిల్డర్స్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కమల్లు
- హైదరాబాద్ నగర అభివృద్ధికి పదివేల కోట్లు కేటాయించాము: మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

**హైదరాబాద్,మహానాడు:**

నగరాన్ని బాగా విస్తరింపచేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది, విస్తరణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడంలో వెనుకాడే ప్రసక్తే లేదని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం డాక్టర్ బి.ఆర్ మిగతా.. 2లో



03

ఎవడబ్బ సొమ్మని జగన్ రూ.12.85 కోట్లతో కంచె వేశారు?



03

తిరిగి వస్తుంటే అడ్డుకోవడం ఏమిటి?



07

పోలీసులు నాలుగో సింహంగా వ్యవహరించాలి



## 80 వేల కోట్ల అప్పు ఎక్కడికి పోయింది?

- మూసీ సుందరీకరణకు రూ.లక్షా 50 వేల కోట్లు ఎందుకు?
- ఒక్క కొత్త ప్రాజెక్ట్ కూడా చేపట్టలేదు
- మరి అంత డబ్బు ఎక్కడికి పోయింది?
- మీ ముఖ్యమంత్రే దివాళాకోరు మాటలు మాట్లాడితే అప్పులు ఎలా పుడుతాయి?
- తెలంగాణ భవన్‌లో నగర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో మూసీ ప్రాజెక్టుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమావేశం

**హైదరాబాద్,మహానాడు:**

ప్రభుత్వ ఆనాలోచిత నిర్ణయాల కారణంగా హైదరాబాద్‌లో పేదలు, దిగువ మధ్యతరగతి ప్రజలు, సామాన్యులు ఇబ్బంది పడుతున్నారు. ఈ ప్రభుత్వం అనాలోచితంగా, ప్రణాళిక లేకుండా పేదలకు ఎవరూ అండగా లేరన్నట్లుగా దూకుడుగా వారి మీదకు వెళ్తోంది.

మోదీ నోట్ల రద్దు చేసినప్పుడు ఏ విధంగా రకరకాల కారణాలు మారుస్తూ చెప్పారో, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే పద్ధతి అవలంభిస్తోంది. ఒక రోజు మూసీ సుందరీకరణ అంటారు. ఒక రోజు నల్గొండకు నీళ్లు అంటారు. మిగతా.. 2లో

## బీసీలకు కవచం బీసీ రక్షణ చట్టం

- రాష్ట్ర మంత్రులు వెల్లడి
- బీసీ రక్షణ చట్టం విధివిధానాలపై మంత్రుల సమావేశం
- పాల్గొన్న 8 మంది బీసీ మంత్రులు, హెూం మంత్రి అనిత

**అమరావతి,మహానాడు:**

రాష్ట్రంలో వెనుకబడిన తరగతులు గౌరవప్రదమైన జీవనం అందించడమే లక్ష్యంగా బీసీ రక్షణ చట్టం రూపొందిస్తున్నట్లు ఆ సామాజిక వర్గానికి మంత్రులు స్పష్టం చేశారు. ఈ చట్టం రాష్ట్రంలో వెనుకబడిన తరగతులకు రక్షణ కవచంలాంటిదని అభిప్రాయపడ్డారు.

గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలకు కట్టుబడుతూ, బీసీ డిక్లరేషన్ లో పేర్కొన్నఅన్ని అంశాలనూ సీఎం చంద్రబాబు అమలు చేయడానికి కృతనిశ్చయంతో ఉన్నారని వారు స్పష్టం చేశారు. బుధవారం అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో మూడో బ్లాక్ లో నిర్వహించిన బీసీ రక్షణ చట్టం విధివి ధానాల రూపకల్పనపై నిర్వహించిన తొలి సమావేశంలో 8 మంది రాష్ట్ర మంత్రులు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, ఎస్.సవిత, అనగాని సత్యప్రసాద్, కొలుసు పార్థసారథి, సత్యకుమార్ యాదవ్, వాసంశెట్టి సుభాష్, కొండపల్లి శ్రీనివాస్ సహా హెూంమంత్రి అనిత పాల్గొన్నారు.

ముందుగా బీసీ రక్షణ చట్టం ఆవశ్యకతను రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత...మంత్రులకు వివరించారు. జగన్ హయాంలో రాష్ట్రంలో బీసీల ఆస్తులకు, ప్రాణాలకు రక్షణ కరవైందన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాలకు బలైపోతున్న బీసీల దుస్థితిని మీ కోసం బస్సు యాత్రలో సీఎం చంద్రబాబునాయుడు, యువగళం పాదయాత్రలో మంత్రి నారా లోకేశ్ స్వయంగా పరిశీలించారన్నారు.



బీసీలను ఆదుకోవాలని నిర్ణయించి... బీసీ డిక్లరేషన్ సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ ప్రకటించారన్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే డిక్లరేషన్ లో పేర్కొన్న అంశాలను అమలు చేస్తామని అప్పట్లో హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన హామీలకు కట్టుబడుతూ, సీఎం చంద్రబాబు చర్యలు చేపట్టారన్నారు. ఇటీవలే చట్టసభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కేబినెట్ లో తీర్మానం చేసి కేంద్రానికి సిఫార్సు చేశారన్నారు. మిగతా.. 2లో

## బాబును అపార్థం చేసుకున్న ఏబీవీ అభిమానులు !?

(భోగాది వేంకట రాయుడు)

"కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చి....నాలుగు నెలలైతే , ఏబీవీ కి ఇంకా పదవి ఇవ్వలేదేంటి ?"

"చంద్రబాబేంటీ ఇంకా సార్ ను గుర్తించ లేదు !?"

"ఏబీవీ సార్ కి , లోకేష్ కు ఏమైనా గ్యాప్ వచ్చిందా సారూ...!?"

"జూన్ 12 న బాబు గారు సీ ఎమ్ గా ప్రమాణ స్వీకారం చేశారు కదా ! 13 నే ఏబీవీ సార్ కు అడ్వైజర్ పోస్ట్ ఇచ్చి, వాళ్ళ తొక్క తీయిస్తారనుకున్నామే....! ఇంకా పట్టించుకోలేదేంటి !?"

"బాబు సంగతి మనకు తెలియదా ఏంటి !? సాగదీసుడేగా...!"

ఈ తరహా కామెంట్లే, గత నాలుగు నెలలుగా సోషల్ మీడియా లో వెల్లువెత్తుతున్నాయి . యూ ట్యూబ్ చానళ్ళకయితే, ఇదో సూపర్ హిట్ టాపిక్ ..... వేలల్లో వ్యూస్. ఒక రకం గా యూ ట్యూబ్ చానళ్ళ చేతి లో ...మోస్ట్ ఎబ్యూజ్డ్ ఆఫీసర్ – ఏబీ వేంకటేశ్వర రావు . ఆయన పేరుతో ఆడుకున్నారు .

ఆయన పట్ల ఐదేళ్ళ పాటు జగన్ అనుసరించిన అనుచిత , అమానుష , అమర్యాదకర , అరాచక వ్యవహార శైలిని ఏబీవీ ఎదురొడ్డి నిలిచి పోరాడిన తీరు, ప్రపంచవ్యాప్తం గా వైసీపీయేతర తెలుగువారిని కదిలించిన ఫలితం ఇది. అందువల్ల , సోషల్ మీడియా ను తప్పు పట్టాల్సిన పని లేదు .

ఈ కారణం వల్లనేబీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి , ఏబీవీ అభిమానులు , శ్రేయోభిలాషులు , పరిచయస్తులు , మనిషి కాకుండా పేరు మాత్రమే తెలిసిన వారు , ఆయన పేరు విన్నవారు



కూడా ఈ ఏడాది జూన్ 12 నుంచి ....రోజూ ఓ యుగం గా గడుపుతూ వచ్చారు . ఆయనకు , ప్రభుత్వ గుర్తింపు ఎప్పుడు వస్తుందా అని ఎదురు చూస్తూ .

నిజానికి , ప్రభుత్వం తో ఆయనకు పని లేదు . ఆయనతోనే ప్రభుత్వానికి బోలెడంత పని ఉన్నది.

ఆయన వరకు ఆయన – ఈ ఏడాది మే 31 వ తేదీన 35 ఏళ్ళ పోలీసు ఉద్యోగం నుంచి ఘనాతి ఘనం గా రిటైర్ అయ్యాక బీ జూన్ మొదటి వారం నుంచి ....శుభ్రం గా పంచె కట్టి, తలపాగా చుట్టుకుని పొలం వెళ్లి పోతున్నారు . పలుగు, పారా (గొడ్డలి కాదు )పట్టుకుని , మొక్కలకు నీళ్ళు పెట్టు కోవడం , పాదుల్లో కలుపు ఏరేయడం చేసుకుంటూ, సాయంత్రానికి ఇంటికి చేరిబీ 83 ఏళ్ళ తల్లికి పొలం కబుర్లు చెప్పుకుంటూ కాలక్షేపం చేస్తున్నారు. మిగతా.. 2లో

జనం గుండె చప్పుడు
# మహానాడు
2
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ గురువారం 17, అక్టోబర్ 2024 ‖

## అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం

● ఏపీకి చెందిన ముగ్గురు దుర్మరణం

అమరావతి, మహానాడు:
అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ఏపీకి చెందిన ముగ్గురు మృత్యువాతపడ్డారు. రెండు వాహనాలు ఢీ కొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ముగ్గురు మరణించగా, మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. దక్షిణ బాన్ హామ్ కు ఆరు మైళ్ల దూరంలో ఈ ప్రమాదం జరిగింది. మరణించిన వారిలో ఒకరిది తిరుపతి జిల్లా కాగా మరో ఇద్దరిది శ్రీకాళహస్తిగా తెలుస్తోంది.

రాండాల్ఫ్ సమీపంలో మంగళవారం సాయంత్రం ఈ ఘటన జరిగింది. ఐదుగురు ఎన్ఆర్ఐలు ప్రాణాలు కోల్పోగా, వీరిలో ఒక మహిళ సహా ముగ్గురు ఏపీలోని ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన వారు ఉన్నట్టు గుర్తించారు.



### బాబును అపార్థం చేసుకున్న
## ఏబీవీ అభిమానులు !?

మొదటి పేజీ తరువాయి..

"పొలం లో కలుపు మొక్కలు సరే..., ప్రభుత్వ వ్యవస్థల్లోని కలుపు మొక్కల సంగతేంటి ? బాబు ఇంకా పట్టించుకోడేంటి ?"అని అడుగుతూ ....సోషల్ మీడియా లో పోస్ట్ లు పెట్టేవారు కోకొల్లలు .

మామూలు గా ఏ పంట పొలం లో అయినా ....పొలం అంతా పంట పరుచుకుని ఉంటుంది...., కలుపు మొక్కలు అక్కడక్కడా ఉంటాయి. కనుక , ఆ కలుపు మొక్కల్ని పీకేయడం సులభం .

కానీ, పొలం అంత కలుపు మొక్కలే విస్తారం గా పెరిగిపోయి ....బీ అసలు పంట మొక్కలే కనపడినంత గా కుంచించుకు పోతే బీ ఆ కలుపు ను ఏరి వేయడం చంద్రబాబు కు సాధ్యమయ్యే పనేనా ?

ఇంత కలుపు ను ఆయన , తన 45 ఏళ్ళ ప్రజా జీవితం లో చూసి ఉండరు.

అందుకే, ఏబీవీ పోరాటంపై ఎంతటి అభిమానం వెల్లువెత్తిందోబీ ఆయన సేవలను చంద్రబాబు ఇంకా ఉపయోగించుకోవడం లేదనే అసంతృప్తి అంతగా జనం లోకి చొచ్చుకుపోయింది .

ప్రతి నియోజకవర్గం లోనూ ఒక మినీ జగన్ , ఒక మినీ సజ్జల రామకృష్ణారెడ్డి , ఒక మినీ గుడివాడ అమర్నాథ్ , ఒక మినీ అంబటి రాంబాబు , ఒక మినీ కొడాలి నాని, ఒక ఆ రెడ్డి , ఒక ఈ రెడ్డి .....ఐదేళ్ళ పాటు జనాలపై బడి స్వైర విహారం చేశారు అనే ఆరోపణలకు లెక్కే లేదు .

వారికి పోలీసులు ఊతం గా నిలిచారు . 'పోలీసులు ' అంటే ....మామూలు పోలీసులు కాదు . ఐపీఎస్ లు .

ఈ ఐపీఎస్ లు అందరూ దాదాపుగా ఏబీవీ ముందు గతం లో చేతులు కట్టుకు నిలబడిన వారే .

ఈ ఐపీఎస్ లు.... వైపీఎస్ లు గా మారిపోయి వ్యవహరించిన తీరు – "సీతారామ" కళ్యాణం సినిమా లోని కొన్ని దృశ్యాలను గుర్తుకు తెస్తున్నది .

అందుకే , ప్రభుత్వానికి ఏబీవీ సేవలు అవసరం అని జనం ఎదురు చూసింది. ఈ వైపీఎస్‌ల్లో ప్రతి ఒక్కరూ ఆయనకు జూనియర్ , సబ్ జూనియర్ లే .

అయితే , చంద్రబాబు ఆలోచన వేరు .

వెళ్లిపోయిన పాలకులు ఏబీవీ బట్టలకు అంటించిన మలినపు మరకలు ఓ మూడు ఇంకా అలాగే ఉండగాబీ ఆయనకు ప్రభుత్వ బాధ్యతలు అప్పగించడం ఎందుకన్న మీమాంసలో చంద్రబాబు ఉన్నారని, ఆయనకు సన్నిహితం గా మెలిగే ఓ మాజీ మంత్రి చెప్పారు.

నిజానికి, ఏబీవీకి దాదాపు కోటి రూపాయలకు పైగా జీతభత్యాల బకాయిలు ప్రభుత్వం నుంచి రావల్సిఉంది. అవీ రాలేదు .

ఇప్పుడు...రెండు అభియోగాలను ప్రభుత్వం ఉపసంహరించుకుంది.ఇంకో మరక ఉంది. ఇజ్రాయెల్ దేశం నుంచి కొననీ, పెట్టనీ, అసలు కొనడానికి అధికారమే లేని ఏబీ వేంకటేశ్వర రావు .... ఇంటెలిజెన్స్ చీఫ్ హోదాలో అవినీతికి పాల్పడ్డారనేది ఆ పనికిమాలిన అభియోగం. అది కూడా ఈ వారంలో ప్రభుత్వం ఉపసంహరించు కోవచ్చునని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి. ఇది కూడా క్లియర్ అయితే ఆయన సేవలను ఏ స్థాయిలో... ఎలా ఉపయోగించు కోవాలో చంద్రబాబు నాయుడుకు ఒకరు చెప్పాల్సిన పని లేదు. కలుపు మొక్కల ఏరివేత అప్పుడు మొదలవుతుంది.



## మంత్రి నారా లోకేష్ చొరవతో శిశువుకు పునర్జన్మ!

మొదటి పేజీ తరువాయి..

సాయాన్ని సీఎంఆర్ఎఫ్ ద్వారా అందించి శిశువు ప్రాణాలను నిలిపారు. 14 రోజుల పాటు చికిత్స పొంది తమ బిడ్డ ఆరోగ్యంగా ఇంటికి తిరిగి రావడంతో తల్లిదండ్రులు సంతోషపడ్డారు. నేటి ప్రజాదర్బార్ లో మంత్రి లోకేష్ ను కలిసి ఆయన చేసిన సాయం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. తాము జన్మజన్మలా రుణపడి ఉంటామని కన్నీటిపర్యంతమయ్యారు. ధైర్యంగా ఉండాలని, అన్ని విధాల అండగా ఉంటామని మంత్రి వారికి భరోసా ఇచ్చారు.

## పల్నాడుకు మరో మహా రోడ్డు!

మొదటి పేజీ తరువాయి..

జిల్లాలోని కొండమోడు – పేరేచర్ల జాతీయ రహదారి నిర్మాణానికి కేంద్ర రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ రూ. 881 కోట్లు మంజూరు చేశారని ఎంపీ పేర్కొన్నారు.

ఈ రహదారిని కేంద్రం ప్రభుత్వంలోని భరత్ మాలా ప్రాజెక్టు నుండి ఎన్ హెచ్ (ఓ ) కిందకు మార్చి నిధులు మంజూరు చేసినట్టు పేర్కొన్నారు. ఈ రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఎన్నో ఏళ్ళుగా ఈ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు. ముఖ్య మంత్రిగా కొణిజేటి రోశయ్య హయం నుంచి రోడ్డు నిర్మాణం త్వరలోనే అనే ప్రచారం సాగింది, కానీ కార్యరూపం దాల్చలేదు, ఎంపీ శ్రీ కృష్ణ దేవరాయలు ఈ రోడ్డు నిర్మాణం విషయంలో కేంద్ర ప్రభుత్వంతో పలుమార్లు చర్చించి పట్టుపట్టారు. శ్రీకృష్ణ దేవరాయలు కృషితోనే జాతీయ రహదారిగా గుర్తింపు పొందిన ఈ రహదారికి ఇప్పుడు మంత్రి నితిన్ గడ్కరీ నిధులు మంజూరు చేశారు. మొత్తం 49.917.కిమీ.దూరం ఉన్న ఈ నాలుగు లైన్ల జాతీయ రహాదారి పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని శ్రీ కృష్ణ దేవరాయలు తెలిపారు. కాగా, ఈ జాతీయ రహదారికి అనుబంధంగా సత్తెనపల్లి, మేడికొండురుల వద్ద బైపాస్ రోడ్లు నిర్మించనున్నారు.

## సజ్జలకు పోలీసుల నోటీసు

మొదటి పేజీ తరువాయి..

హాజరు కావాలని నోటీసులో పేర్కొన్నారు. ఎన్టీఆర్ భవన్‌పై దాడికి ముందు నాటి ఎంపి నందిగం సురేష్, అప్పిరెడ్డి, దేవినేని అవినాష్ ..వైసీపీ కార్యాలయంలోని సజ్జలను కలిసిన తర్వాతనే దాడి జరిగిందని పోలీసులు భావిస్తున్నారు. దాడి జరిగినప్పుడు ఈ ముగ్గురూ టీడీపీ ఆఫీసు పరిసర ప్రాంతాల్లోనే ఉన్నట్లు వారి ఫోన్ రికార్డులు చెబుతున్నాయి.

దీనితో దాడికి పురికొల్పిన వారిలో సజ్జల కూడా ఉన్నట్లు భావిస్తున్న పోలీసులు, ఆయనను విచారణకు పిలవడం ఆసక్తికరంగా మారింది. ఇప్పటికే సజ్జల సుప్రీంకోర్టు నుంచి రక్షణ పొందినప్పటికీ.. విచారణకు సహకరించాలని, కోర్టులు ఆయనకు ఇచ్చిన వెసులుబాటు ఉత్తర్వులో స్పష్టం చేస్తాయి. ఇలాంటి కేసుల్లో కోర్టుకు వెళ్లి ఊరట పొందే వారందరికీ, కోర్టు ఈ విషయం స్పష్టం చేయడం సహజం. ఆ ప్రకారంగా సజ్జల తాను విచారణకు వెళ్లనని చెప్పడానికి వీల్లేదు. అయితే న్యాయవాదిని వెంట తీసుకువెళ్లే వెసులుబాటు ఉంటుంది. అందుకు కోర్టు అనుమతించిదో లేదో అన్నదానిపై స్పష్టత లేదు.

కాగా ఇప్పటికే సజ్జలపై గుంటూరు జిల్లా ఎస్పీ లుక్అవుట్ నోటీసు జారీ చేశారు. దానిప్రకారం ఆయన దేశం దాటే అవకాశం లేదు. ఒకవేళ అందరి కళ్లు కప్పి ఎయిర్‌పోర్టుకు వెళ్లినప్పటికీ, ఇమ్మిగ్రేషన్ అధికారుల కళ్ల నుంచి తప్పించుకోలేరు. తాజాగా విదేశాల నుంచి ముంబయి వచ్చిన సజ్జలకు లుక్అవుట్ నోటీసు చూపించి, ఎయిర్‌పోర్టులోనే నిలిపివేసిన విషయం తెలిసిందే.

# అభివృద్ధికి 6 పాలసీలు!

మొదటి పేజీ తరువాయి..

రేటు ప్రకారం ఎకరం రూ.16.50 లక్షలకు కేటాయించాలని చేసిన ప్రతిపాదనకు ఆమోదం.

- స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్ ఫర్ కేపిటల్ ఇన్వెస్ట్ మెంట్ పథకం కింద మల్లవల్లిలో మౌలిక సదుపాయాల కల్పన పనులకు రూ.1,000 కోట్ల రుణానికి ప్రభుత్వ హ్యాండ్ హోల్డింగ్ కు ఏపీఐఐసీ చేసిన ప్రతిపాదనకు ఆమోదం.
- 20 లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు మంత్రుల బృందాన్ని( క్యాబినెట్ సబ్ కమిటీ) ఏర్పాటు చేసేందుకు చేసిన ప్రతిపాదనకు ఆమోదం.
- ధరల పర్యవేక్షణ, నియంత్రణ , మార్కెట్‌లో జోక్యంపై మంత్రుల బృందాన్ని ఏర్పాటు చేసేందుకు చేసిన ప్రతిపాదనకు ఆమోదం.
- రాష్ట్రంలో మాదక ద్రవ్యాలు, డ్రగ్స్, అక్రమ మద్యం, బాధితుల పునరావాసం వంటి తదితర అంశాలపై అధ్యయనం చేయడంతో పాటు సిఫార్సులు చేసేందుకు మంత్రుల బృందాన్ని ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనకు ఆమోదం.
- ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వంద రోజుల్లోగా ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు గంజాయి, డ్రగ్స్ నిర్మూలనపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి.
- రాష్ట్రంలో మాదకద్రవ్యాల అక్రమ రవాణా, మాదకద్రవ్యాల వాడకం కేసులు పెరుగుతున్న నేపథ్యంలో, ఆంధ్రప్రదేశ్ యాంటీ నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్ (ఏపీ ఏఎన్టీఎఫ్) ప్రధాన కార్యాలయాన్ని అమరావతిలో ఏర్పాటు చేయడంతో పాటు 26 జిల్లాల్లో నార్కోటిక్స్ పోలీసు బృందాలు ఏర్పాటుకు చేసే ప్రతిపాదనకు అమోదం.
- ఏపీ హైకోర్టు ఆధ్వర్యంలో జిల్లాల్లో 5 ప్రత్యేక కోర్టులు లేదా 5 ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటుకు చర్యలు.
- చెత్త పన్ను రద్దుకు కేబినెట్ తీర్మానం.
- గ్రామీణ, పంచాయతీ, పట్టణ రహదారుల పై ఎక్కడా గుంతలు లేకుండా ప్రగతిని తెలిపే స్టేటస్ నోట్ కు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం.
- దెబ్బతిన్న రోడ్లన్నింటినీ యుద్ధప్రాతిపదికన మరమ్మతులకు రాష్ట్ర మంత్రిమండలి ఆమోదం తెలిపింది.

## హైదరాబాద్ నగర విస్తరణకు సకల చర్యలు

మొదటి పేజీ తరువాయి..

అంబేద్కర్ సచివాలయంలో బిల్డర్స్ తో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కమల్లు, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సమావేశమయ్యారు. బిల్డర్స్ సమస్యలను ప్రభుత్వం సాను కూలదృక్పథంతో పరిష్కరించేందుకు సిద్ధంగా ఉందన్న విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, యావత్ మంత్రిమండలి మీతో పంచుకోవాలని కోరినట్టు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు బిల్డర్లకు తెలిపారు.

హైదరాబాద్ నగరం విస్తరణలో బిల్డర్స్ పాత్ర బలంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం మనస్పూర్తిగా కోరుకుంటుంది అని తెలిపారు. హైదరాబాద్ ను విశ్వ నగరంగా మార్చేందుకు తాజా బడ్జెట్లో పదివేల కోట్లు కేటాయించినట్లు తెలిపారు. క్యాపిటల్ ఇన్వెస్ట్మెంట్ కోసం మాత్రమే వీటిని ఖర్చు చేస్తామని తెలిపారు.

ఫ్యూచర్ సిటీ, రీజినల్ రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణ, వరల్డ్ క్లాస్ స్టేడియంలు, స్కిల్ యూనివర్సిటీ వంటి గొప్ప ప్రాజెక్టులతో హైదరాబాద్ నగరాన్ని ప్రపంచ పటంలో నిలపబోతున్నామని వివరించారు. రాష్ట్రంలో నిర్మాణ రంగాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకు బిల్డర్స్ కోరిన విధంగా బ్యాంకర్స్‌తో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన ప్రధాన ప్రభుత్వ శాఖల ద్వారా బిల్డర్స్ కోరుకున్న విధంగా స్పష్టత ఇప్పిస్తామని బిల్డర్లకు డిప్యూటీ సీఎం భరోసా ఇచ్చారు.

హైదరాబాద్ నగర రాజ్యాంగ విస్తరించింది. ప్రస్తుతం ఉన్న చెరువులు, కుంటలు కాపాడుకొని భవిష్యత్తు తరాలకు అందించాలనే ఉన్నత లక్షమే తప్ప ఈ ప్రభుత్వానికి మరో ఉద్దేశం లేదని వివరించారు.

హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ని పెంచితేనే నిర్మాణరంగం పెరుగుతుంది, మూసీ నదిని పునర్జీవింప చేయాలని రాష్ట్ర ప్రభుత్వం బలంగా భావిస్తుందని తెలిపారు. అనేక దశాబ్దాలుగా ఉన్న చెరువులు, కుంటలు క్రమంగా కనుమరుగవుతున్నాయి, వాటిని కాపాడుకొని భవిష్యత్తు తరాలకు అందించాల్సిన గురుతర బాధ్యత మనందరిపైన ఉందని వివరించారు.

బిల్డర్స్ సంపద సృష్టికర్తలు. మీ సమస్యలను గౌరవించి పరిష్కరిస్తాం. రాష్ట్ర ప్రభుత్వం మీతో ఉంది. రాష్ట్రంలో నిర్మాణరంగం ఎదగాలని యావత్ మంత్రి మండలి బలంగా కోరుకుంటుందని తెలిపారు. సమస్యలపై ఒక కమిటీ ఏర్పాటు చేసుకుంటామని బిల్డర్స్ అభిప్రాయం వ్యక్తం చేశారు, మీ అభిప్రాయాన్ని స్వాగతిస్తున్నాను అని తెలిపారు. అన్ని అంశాలు ముఖ్యమంత్రితో చర్చించి తగు నిర్ణయం చేస్తామని తెలిపారు.

### హైదరాబాద్ నగర అభివృద్ధికి పదివేల కోట్లు కేటాయించారు: మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా హైదరాబాద్ నగరం అభివృద్ధికి పదివేల కోట్లు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి తెలిపారు. బిల్డర్ల సమస్యల పై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టి పరిష్కరిస్తుందని హామీ ఇచ్చారు. ఆ ఆలోచన మేరకే బిల్డర్స్ తో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

బిల్డర్‌లకు సంబంధించిన ప్రతి విషయాన్ని జాగ్రత్తగా పరిశీలిస్తాం.. సరైన రీతిలో స్పందిస్తాం, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాష్ట్ర ప్రభుత్వం మద్దతుగా నిలుస్తుందని బిల్డర్స్ కు హామీ ఇచ్చారు. హైదరాబాద్‌ను గొప్ప నగరంగా తీర్చేందుకు రాష్ట్ర క్యాబినెట్ యావత్తు ప్రతిరోజు పనిచేస్తుందని తెలిపారు.

సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్, హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్, తెలంగాణ credai అధ్యక్షుడు ప్రేమ్ సాగర్ రెడ్డి, హైదరాబాద్ credai ప్రెసిడెంట్ రాజశేఖర్ రెడ్డి, credai మాజీ ప్రెసిడెంట్ శేఖర్, NAREDCO ప్రెసిడెంట్ విజయ సాయి, తెలంగాణ బిల్డర్స్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రావు, తెలంగాణ బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత ఇసుకకు తూట్లు పొడిస్తే సహించను

మొదటి పేజీ తరువాయి..

తీసుకోవాలన్నారు. ఇక గంజాయి రవాణాను కఠినంగా అణచి వేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఏళ్ల త రబడి పేరుకుపోయిన చెత్తను, త్వరగా డిస్పోజ్ చేసేందుకు యాక్షన్‌ప్లాన్ రూపొందించాలని బాబు ఆదేశించారు.

ఉచిత ఇసుక విధానం ఫిర్యాదులపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్డీయే ప్రభుత్వ ఉచిత ఇసుక లక్ష్యం నెరవేరి తీరాలని ఆయన మంత్రులకు చెప్పారు.

ఇసుకలో ఎమ్మెల్యేల జోక్యంపై వచ్చిన ఫిర్యాదులు తేల్చేందుకే ఈ నెల 18న టీడీఎల్పీ సమావేశం నిర్వహించనున్నట్లు స్పష్టం చేశారు. నార్కోటిక్స్ టాస్కోఫ్టార్స్పై కూడా సీఎం, మంత్రులతో చర్చించారు. రౌడీ షీట్స్ తెరిచిన తరహాలో గంజాయ్ షీట్స్ తెరిస్తే బాగుంటుందని పలువురు అమాత్యులు ముఖ్యమంత్రి వద్ద ప్రతిపాదించారు.

ఈ క్రమంలోనే వచ్చే 10 రోజుల్లో ఉచిత ఇసుక విధానంలో మార్పు రాకుంటే ఉపేక్షించనని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఏ స్థాయిలో తప్పు జరిగినా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రాష్ట్రంలో ఇసుక విరివిగా దొరకాలన్నారు. అన్ని బంధనాలు తొలగించి రవాణా, తవ్వకం ఛార్జీలు కూడా వీలైనంత తక్కువ ధర ఉండేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఉచిత ఇసుక అందించి తీరాలని చంద్రబాబు తేల్చి చెప్పారు.

రవాణా ఛార్జీలు తప్ప లబ్ధిదారులకు మరెలాంటి ఛార్జీలు పడకూడదని చంద్రబాబు స్పష్టంచేశారు. ఎవరైనా వచ్చి వారే ఇసుక తవ్వుకుని తీసుకెళ్తామంటే ఎలాంటి రుసుము వసూలు చేయకూడదని వెల్లడించారు. ఇసుక అక్రమాలు జరగకుండా ఇంఛార్జ్ మంత్రులు బాధ్యత తీసుకోవాలని సూచించారు. మూడు నెలలు వర్షాల వల్ల ఇబ్బందులు తలెత్తాయని ఇకపై అలా ఉండకూడదని తేల్చిచెప్పారు.

ట్రాక్టర్ మీద వెళ్లినా, పక్క ఊరు నుంచి ఇసుక తెస్తున్నా ఆంక్షల పేరుతో అధికారులు వేధిస్తున్నారని పలువురు మంత్రులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఈ నిబంధనలు ఎవరు పెట్టారని ముఖ్యమంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

నార్కోటిక్స్ టాస్కోఫ్టార్స్పై కూడా వాడీ వేడి చర్చ జరిగింది. జనం ముందు గంజాయి బ్యాచ్కి సామాజిక సేవా శిక్షలు వేస్తే బాగుంటుందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రతిపాదించారు. దొంగలున్నారు జాగ్రత్తని వివిధ పబ్లిక్ ప్రదేశాల్లో ఫొటోలు ప్రదర్శించినట్లు, గంజాయి బ్యాచ్ ఫొటోలు పెడితే బాగుంటుందని హోం మంత్రి అనిత సూచించారు. కేబినెట్ ఆమోదించిన వివిధ పాలసీలపై మంత్రులు హర్షం వ్యక్తం చేశారు. దేశానికి దిక్సూచిలా వివిధ పాలసీలు ఉన్నాయంటూ అభినందించారు.

పెరుగుతున్న నిత్యావసర ధరలపైనా మంత్రివర్గ సమావేశంలో కీలక చర్చ జరిగింది. ఎనర్జీ, ఇండస్ట్రీ, ఎంఎస్ఎంఈ, ఎలక్ట్రానిక్స్ వంటి పాలసీలపై చర్చించారు. ఈ పాలసీలన్నీ పేదల అభ్యున్నతికే అని మంత్రులు వ్యాఖ్యానించారు. చెత్త పన్నుపై కేబినెట్లో ప్రస్తావించగా దీనిపై ఉన్నచట్టాన్ని సవరణ చేయాల్సి వుంటుందని అమాత్యులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో 80 టన్నుల చెత్త ఉందని, అది తొలగించేందుకు చాలా సమయం పడుతుందని వారు ముఖ్యమంత్రికి తెలిపారు. దీనిపై తక్షణమే యాక్షన్ ప్లాన్ రూపొందించి చెత్తను తొలగించాలని చంద్రబాబు ఆదేశించారు. గ్రామాల్లో రహదారుల అభివృద్ధికి గిడ్డంగుల కార్పొరేషన్ ద్వారా నిధుల మంజూరుపై మంత్రిమండలి చర్చించింది. గత ప్రభుత్వంలో హెడ్ ఆఫ్ అకౌంట్ లేకుండా నిధుల మంజూరుపై విచారణ కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.

# బీసీలకు కవచం బీసీ రక్షణ చట్టం

మొదటి పేజీ తరువాయి..



ఆదరణ వంటి పథకాలను అమలుకు నిర్ణయం తీసుకున్నారని మంత్రి సవిత తెలిపారు. ఇదే సమయంలో బీసీ రక్షణ చట్టం విధివిధానాల రూపకల్పనకు చర్యలు చేపట్టారన్నారు. ఇందులో భాగంగానే బీసీ మంత్రులతో సమావేశం నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు. కులపరంగా, వ్యక్తిగతంగా దూషించిన చర్యలు తీసుకునేలా చట్టం రూపొందిస్తున్నామన్నారు. ఏపీలో అమలు చేయబోయే బీసీ రక్షణ చట్టం దేశంలోనే తొలిసారని మంత్రి అభిప్రాయపడ్డారు.

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, బీసీ చట్టం రూప కల్పనలో న్యాయ నిపుణులు, రాష్ట్ర న్యాయ శాఖ కార్యదర్శి సలహాలు, సూచనలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి మాట్లాడుతూ, చట్టాన్ని పకడ్బందీగా రూపొందించాలన్నారు. ఇందుకోసం ఇతర చట్టాలను అధ్యయనం చేయాలన్నారు.

మంత్రి కొల్లురవీంద్ర మాట్లాడుతూ, జగన్ హయాంలో బీసీలపై జరిగిన దాడులను చూసి. వెనుకబడిన తరగతుల రక్షణకు ప్రత్యేక చట్టం రూపొందించాలని సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ నిర్ణయం తీసుకున్నారన్నారు. చట్టం రూపకల్పనలో సెక్షన్లు, ఇతర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి రూపొందించాలన్నారు.

రాష్ట్ర రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ, ఇతర రాష్ట్రాల్లో బీసీల రక్షణకు తీసుకుంటున్న చర్యలను పరిశీలించి, చట్టం రూపకల్పనలో వినియోగించాలన్నారు.

మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ, చట్టం బీసీలకు రక్షణ కవచంలా ఉండాలన్నారు. మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ, బీసీ రక్షణ చట్టం రూపకల్పనలో మరిన్ని పర్యాయాలు సమావేశాలు నిర్వహించాలన్నారు.

అంతకు ముందు బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి పోలా భాస్కర్ మాట్లాడుతూ, బీసీల్లో ఎన్ని ఉప కులాలు ఉన్నాయి..వాటికి రిజర్వేషన్ల అమలు తీరుతెన్నులను వివరించారు. బీసీ రక్షణ చట్టంతో బీసీల్లో తీవ్రంగా వెనుబడిన కులాలకు మేలు కలుగుతుందన్నారు.

వచ్చే సమావేశంలో న్యాయ నిపుణులు సలహాలు తీసుకుని పూర్తి వివరాలతో హాజరుకావాలని బీసీ సంక్షేమ అధికారులకు మంత్రులు స్పష్టంచేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఎంజేపీ గురుకుల పాఠశాలల కార్యదర్శి కృష్ణమోహన్, రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు మాధవీలత, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# 80 వేల కోట్ల అప్పు ఎక్కడికి పోయింది?

మొదటి పేజీ తరువాయి..

ఒక రోజు రూ. లక్షా 50 వేల కోట్లు ఎక్కడివి అంటారు. ఒక రోజు డీపీఆర్ లేనే లేదంటారు. ఒక ప్రణాళిక, ఆలోచన లేకుండా ముందుకు వెళ్తున్నారు. ప్రభుత్వమే 50 ఏళ్ల క్రితమే పర్మిషన్లు ఇచ్చి, ఇప్పుడు వాటిని కూలగొడతామని దుందుడుకుగా పోతామంటే కుదరదు. హైడ్రా, మూసీ ప్రాజెక్ట్ విషయంలో ఒక భయానక వాతావరణాన్ని సృష్టించారు. హైడ్రాను పెద్ద, పెద్ద బిల్డర్లను బెదిరించేందుకే ఉపయోగిస్తున్నారని మేము నమ్ముతున్నాం. మూసీ పేరిట ఏ విధంగా లూటీ చేస్తున్నారో ప్రజల దృష్టికి తీసుకెళ్తాం.

మూసీ కి సంబంధించి 100 శాతం మురుగు నీటి శుద్ధి ప్లాంట్లను మేము రూ. 4 వేల కోట్లతో నిర్మించాం. మూసీ శుద్ధి మేము చేశాం. దీంతో ఇక నల్గొండ జిల్లాకు వెళ్లే నీళ్లన్ని శుద్ధి చేసిన నీళ్లే వెళ్తాయి. దాని కోసం కొత్తగా ఖర్చు చేయాల్సిన పని లేదు.కొండపోచమ్మ సాగర్ నుంచి గండిపేట్ కు నీళ్లు తెచ్చేందుకు 11 వందల కోట్లు ఖర్చు చేయాలని మేము నిర్ణయం తీసుకున్నాం. ఇక రూ. లక్షా 50 వేల కోట్లు ఖర్చు చేయాల్సిన అవసరం లేదు.

నల్గొండకు మంచి నీళ్లు ఇచ్చే ఏర్పాట్లు మేము చేశాం. ఇక నల్గొండ కు నీళ్లు ఇచ్చే ఇష్టం లేదా అంటూ ముఖ్యమంత్రి గారు ఆరోపణలు చేయాల్సిన అవసరం లేదు. గతంలోనే మేము మూసీ సుందరీకరణ చేపట్టాలని సుధీర్ రెడ్డి ఛైర్మన్ గా ప్రయత్నం చేశాం.

కానీ గరీబోళ్లకు అన్యాయం జరుగుతదంటే ఆ ప్రాజెక్ట్ వద్దని కేసీఆర్ చెప్పారు. మానవీయ ముఖ్యమంత్రి ఉంటే ఆ విధంగా నిర్ణయాలు ఉంటాయి.మూసీ సుందరీకరణ మేము కూడా చేశాం. కానీ ఒక్క పేదవాడి కడుపు కూడా కొట్టలేదు.

మూసీ సుందరీకరణకు రూ. లక్షా 50 వేల కోట్లు ఎందుకో చెప్పాలి. 50 ఏళ్ల క్రితం పట్టాలిచ్చిన వారిని హైడ్రా పేరుతో కూల్చివేస్తామంటే కుదరదు. మీరు చేసిన తప్పునకు పేదలను బలి చేస్తారా? మీరే పట్టాలిచ్చి మీరే కూలగొడుతారా? పేదలకు ఎవరు దిక్కు లేరన్నట్లుగా ఈ ప్రభుత్వం వ్యవహరిస్తామంటే బీఆర్ఎస్ ఊరుకోదు.

హైదరాబాద్ లోని పేదలకు బీఆర్ఎస్ రక్షణ కవచంగా ఉంటుంది. రేవంత్ రెడ్డి పంపే బుల్డోజర్లకు అడ్డుగా మా నాయకులు ఉంటారు. మేము నిర్మించిన అన్ని ఎస్టీపీలను కూడా మా ప్రజాప్రతినిధులతో కలిసి పర్యటిస్తాం. మా ప్రభుత్వం ఉన్నప్పుడు, నాలా డెవలప్ మెంట్ కార్యక్రమం తీసుకున్నాం. దాని ఫలితాలు ఇప్పుడు కనిపిస్తున్నాయి. ఆయా ప్రాంతాలను కూడా సందర్శిస్తాం.

హైడ్రా పేరుతో ప్రభుత్వం భయపెడుతున్న అన్ని ప్రాంతాలకు వెళ్లి అక్కడి ప్రజలకు మేము భరోసా ఇస్తాం. ప్రభుత్వం చట్టాన్ని గౌరవించకపోతే మేము న్యాయపరంగా కూడా పోరాటం చేస్తాం. బీఆర్ఎస్ లీగల్ సెల్ కు దాదాపు 450 మంది వచ్చి అండగా ఉండాలని కోరారు. మా పార్టీ లీగల్ సెల్ ను మరింత బలోపేతం చేస్తాం. లీగల్ సెల్ వాళ్లు చాలా కష్టపడి పనిచేస్తున్నారు. వారికి అభినందనలు. ఈ ప్రభుత్వం చట్టానికి వ్యతిరేకంగా పనిచేస్తూ, ప్రజలను కబ్జాదారులు అంటున్న విధానాన్ని ఎండగడతాం. హైడ్రా కారణంగా భయానక వాతావరణం వచ్చింది. మొన్న హైడ్రా పేరుతో కాంగ్రెస్, ఎంఐఎం నాయకులే కొట్టుకున్నారు. ఈ ప్రభుత్వ దిక్కుమాలిన పాలన కారణంగా హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ మొత్తం పడిపోయింది.

మాకు అప్పు పుట్టటం లేదని మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అంటున్నారు. మీ ముఖ్యమంత్రే దివాళా కోరు మాటలు మాట్లాడితే అప్పులు ఎలా పుడుతాయి? నిర్మాణం కాదు విధ్వంసం చేస్తామంటే ఇలాంటి పరిస్థితే ఉంటుంది. బీజేపీ నాయకుల కన్నా ఎక్కువగా రేవంత్ రెడ్డి దేశ రక్షణ గురించి మాట్లాడుతున్నాడు. ఆయన మాటలు ఆశ్చర్యంగా అనిపించాయి. దేశ రక్షణకు బీఆర్ఎస్ కట్టుబడి ఉంది.

ఏ మూసీ సుందరీకరణ అంటున్నావో%ొా%అదే ప్రాంతంలో 12 లక్షల చెట్లు నరికివేసి ఒక్క ఉద్యోగం ఇవ్వకుండా ఎలా న్యాయం చేస్తారు? గంగా నది పుట్టిన గంగోత్రి వద్ద 150 కిలోమీటర్లు ఎకో సెన్సిటివ్ జోన్ అంట. మరి మూసీకి కనీసం 10 కిలోమీటర్ల ఎకో సెన్సిటివ్ జోన్ లేదా? మేమే కేబీఆర్ పార్క్ వద్ద ఫ్లై ఓవర్లు కట్టాలని అనుకున్నాం. పర్యావరణం దెబ్బతింటుందంటే ఆ ప్రతిపాదనలను విరమించుకున్నాం.

2017లో రాడార్ నిర్మాణం కోసం జీవో ఇచ్చినప్పటికీ పర్యావరణం దెబ్బ తింటుందంటే మేము ఆ జీవో ను తొక్కి పెట్టాం. మేము జీవో ఇచ్చామని చెబుతున్నావ్. మేము చేసిన పనులన్నీ చేస్తున్నావా? రైతు బంధు, 24 గంటల కరెంట్, ఫించన్, పాలమూరు ఎత్తిపోతల మేము చేశాం. మరి నువ్వు వాటిని చేస్తున్నావా?

మేము పర్యావరణ రక్షణ కోసం పనిచేశాం కాబట్టే ఇచ్చిన జీవోలను నిలిపివేశాం. రేవంత్ రెడ్డికి ప్రధాని మోడీని ఒక్క మాట అనాలంటే దడ. అందుకే మనకు కేంద్ర బడ్జెట్‌లో అన్యాయం జరిగినప్పటికీ అసెంబ్లీలో ఒక్క మాట మాట్లాడలేదు.

జనావాసాలు లేని చోట పెట్టే రాడార్ కేంద్రం,తెలంగాణలో ఎందుకు పెట్టినట్లు? మూసీని పురిట్లోనే ఆగం చేసి కింద మాత్రం మంచి చేస్తామంటే ఎవరు నమ్ముతారు? హైదరాబాద్ లో ప్రజలకు భరోసా ఇచ్చేందుకు మా నాయకులంతా కలసికట్టుగా కదులుతాం. ప్రజలకు ఏమైనా ఇబ్బంది వస్తే మా ప్రజాప్రతినిధులను కలవండి. లేదంటే తెలంగాణ భవన్ కు రండి. మీకు న్యాయం తప్పకుండా జరుగుతుంది.

మా ఫార్మ్ హౌస్‌లు చట్ట విరుద్ధంగా ఉంటే వాటిని కొట్టేయండి. మా ఫార్మ్‌హౌస్‌లు కూలగొడితే నీకు రాక్షస ఆనందం వస్తదంటే కూలగొట్టు. కానీ పేద ప్రజల జోలికి వెళ్లకు. పేద ప్రజలను ఆగం చేస్తామంటే వారి ఇళ్లు కూలగొడతామంటే ఊరుకోం.

మేము అధికారంలోకి వచ్చే నాటికి ఉన్న బకాయి ఫీజు రీయింబర్స్‌మెంట్ 2 వేల కోట్లను చెల్లించాం. ప్రభుత్వం అనేది కంటిన్యూ ప్రాసెస్. గత ప్రభుత్వ బకాయిలను చెల్లించాలి. రూ.650 కోట్లు ఇస్తే సరిపోతుందని కాలేజీ యాజమాన్యాలు చెబుతున్నారు. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు చెల్లిస్తే దాదాపు 12 లక్షల మందికి మేలు జరుగుతుంది.

గత ప్రభుత్వాలు బకాయిలు పెడితే ఇప్పుడు ఉన్న ప్రభుత్వాలు కట్టాల్సిందే. అది నెక్స్ట్ మేము అధికారంలోకి వచ్చినా తప్పదు. రేవంత్ రెడ్డి 10 నెలల్లో 80 వేల కోట్ల అప్పు చేశారు. ఒక్క కొత్త ప్రాజెక్ట్ కూడా చేపట్టలేదు. మరి అంత డబ్బు ఎక్కడికి పోయింది. మన రాష్ట్రం రెవెన్యూ సర్ ప్లేస్ స్టేట్. మనం అన్ని కట్టిన తర్వాత కూడా మిగులు ఉందని భట్టి చెప్పారు. మరి ఎందుకు ఇంత పెద్ద ఎత్తున అప్పు చేశారో చెప్పాలి.

హైడ్రా, మూసీ పేరుతో సృష్టిస్తున్న భయాకన వాతావారణం నుంచి ప్రజలను రక్షించేందుకు బీఆర్ఎస్ కదులుతోంది. త్వరలోనే షెడ్యూల్ ప్రకటిస్తాం. ఈ ప్రభుత్వంలో ఒక మంత్రి మాట్లాడే మాట ఇంకొక మంత్రికి తెలియదు. వాళ్ల శాఖలకు సంబంధం లేని అంశాలపై మాట్లాడుతున్నారు.

జనం గుండె చప్పుడు

3

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 17, అక్టోబర్ 2024 ||

## ఎవడబ్బ సొమ్మని జగన్
# రూ.12.85 కోట్లతో కంచె వేశారు?

- ఆ సొమ్మంతా ప్రజలది, ఆ కంచెను వేలం వేయండి
- వచ్చిన సొమ్మును ప్రజల సంక్షేమానికి ఖర్చు చేయండి
- సీఎంకు టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య విజ్ఞప్తి



మంగళగిరి, మహానాడు:

ఎవడబ్బ సొమ్మని జగన్ రూ.12.85 కోట్లతో ఇంటికి రక్షణ గడ్డర్లు ఏర్పాటు చేసుకున్నారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ప్రశ్నించారు. ఈ మేరకు ఆయన మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) కేంద్ర కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ ధనం జగన్ వాడుకున్నంత విచ్చలవిడిగా గతంలో ఏ ముఖ్యమంత్రి వాడివుండడు. ఇదొక ప్రజాస్వామ్య పరిపాలన అని మరచి, జగన్ ఐదేళ్లపాటు మోనార్క్ లా వ్యవహరించారు. బిన్ లాడెన్, సద్దాం హుసేన్, అమెరికా అధ్యక్షులు కట్టుకున్నట్టు అభేద్యమైన ఐరన్ గడ్డర్ తో తన ఇంటిని జగన్ కట్టుకోవాల్సిన అవసరమేమొచ్చింది? రూ.12.85 కోట్లు ప్రజాధనం ఖర్చుపెట్టి ఇంటికి రక్షణగా సెక్యూరిటీ గడ్డర్ కట్టుకోవడానికి ఎవరు అనుమతించారో బయటపెట్టాలి, ఏ అధికారి నిర్మించుకోమని రిపోర్టు ఇచ్చారో వెంటనే తెలియాలి.

నక్సలైట్స్, సెటిల్ మెంట్ గ్యాంగ్, రిలీజియస్ గ్రూప్, ఐఎస్ఐ లాంటి ఏ గ్రూప్ నుంచి కూడా థ్రెట్ లేనప్పుడు ఎందుకు ఇంతటి రక్షణ జగన్ ఏర్పాటు చేసుకున్నారో ప్రజలకు చెప్పాలి. మంత్రి లోకేష్ చెప్పినట్టు జగన్ ఈ ఐదు సంవత్సరాల్లో తిన్నదంతా కక్కిస్తాం. నిమ్మకూరులో ఉన్న బెల్ కంపెనీలో ప్రపంచ దేశాల్లో యుద్ధాల్లో ఉపయోగించే ఆయుధాలు తయారు చేస్తారు. వాళ్లకు కూడా ఇంతటి దుర్భేద్యమైన సెక్యూరిటీ గడ్డర్స్ లేవు. అలాంటప్పుడు జగన్ కు ఎందుకు? అత్యంత విలువైన మణిమాణిక్యాలు జగన్ వద్ద ఏమైనా ఉన్నాయేమో అందుకే ఇంతటి దుర్భేద్యమైన రక్షణ గడ్డర్లను ఏర్పాటు చేసుకున్నారు. జగన్ పెట్టుకున్న సలహాదారులు వల్ల రాష్ట్రానికి ఏమైనా మేలు జరిగిందేమో ఏ సలహాదారుడైనా చెప్పగలరా?

పేదల సొమ్ముతో రక్షణ కవచం ఏర్పాటు చేసుకునేటప్పుడు పేదల డబ్బు నాకెందుకు అని జగన్ కు అనిపించలేదెందుకు? దీన్ని బట్టి జగన్ కు పేదల పట్ల ఎంతటి ప్రేముందో అర్థమౌతోంది. దుర్మార్గపు ఆలోచనలతో ఐదేళ్లు పాలించి ఈ రాష్ట్రాన్ని అధోగతిపాలు చేసింది జగనే. రాష్ట్ర సలహాదారులుగా తగనివారిని నియమించుకొని ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసింది వాస్తవం కాదా? జగన్ మానసపుత్రిక సాక్షిలో పనిచేసినవారికి దోచిపెట్టినదంతా ఇప్పుడు కక్కించాలి. పోలవరం నిర్మాణానికి, రాజధాని నిర్మాణానికి ధనం అవసరం కనుక జగన్ సలహాదారులు, సాక్షి ఉద్యోగులు, సెక్యూరిటీకి పెట్టిన ఖర్చు అంతా వసూలు చేయాలి.

జగన్ ఐదేళ్లు తన ఇష్టారాజ్యంగా వ్యవహరించారని, తానొక రాజని, ఇతని కాలు తీసేయండంటే భటులు కాలు తీసేయడం, తల తీసేయండని చెబితే భటులు తల తీసేయడం, కట్టేసి కొరడాతో కొట్టండని ఆర్డర్ వేస్తే ఆ ఆర్డర్ పాస్ చేసినట్లుగా ఆర్డర్లు వేయొచ్చని జగన్ అనుకున్నారని రామయ్య ఎద్దేవా చేశారు.

ప్రజాస్వామ్య పరిపాలన చేయాలని, రాజ్యాంగబద్ధంగా నడుచుకోవాలని జగన్ కు తెలియదు. జగన్ చదువుకున్నది కూడా అంతంతమాత్రమే. జగన్ తన పాలనా కాలంలో తన ఇంటికి ఏర్పాటు చేసుకున్న ప్రైవేటు రహదారిని చంద్రబాబు వచ్చాక ప్రజా రహదారి చేశారు. ఎవరికీ ఆ రహదారిపై నడవడానికి వీల్లేని రోడ్డును నలుగురు నడిచేలా చేశారు. 40 అడుగుల ఎత్తు వరకు ఇనుప కంచె కట్టుకోవాల్సిన అవసరం జగన్ కు ఎందుకొచ్చింది? రాజీవ్ గాంధీ ఇలాంటి కంచె ఏర్పాటు చేసుకొని ఉంటే ఎల్ టీటీ సంస్థ నుంచి రాజీవ్ గాంధీ బయటపడేవారు. ఉగ్రవాదుల నుంచి, టెర్రరిస్టుల నుంచి భయం ఉండే మోడీ, అమిత్ షాలకు కూడా ఇంతటి రక్షణ లేదు. రూ.12. 85 కోట్లతో జగన్ తన ఇంటి చుట్టు ఇనుప కంచె ఏర్పాటు చేసుకోవడం ప్రజా ధనాన్ని వృధా చేయడం కాదా?

కోర్టులకు రెగ్యులర్‌గా అటెండ్ అయి వుంటే ఎప్పుడో జైలు జీవితానికే పరిమితమయ్యేవారు. ఇన్నాళ్లు అధికారాన్ని అడ్డం పెట్టుకొని కోర్టుకు వెళ్లలేదు. పదవి పోయి నాలుగు నెలలైనా కోర్టుకు ఎందుకు వెళ్లడంలేదో అర్థం కావడంలేదు. కోర్టులు అతన్ని ఎందుకు పిలవడంలేదో కూడా అనుమానానికి తావిస్తోంది. కోర్టుకు ఆయన అవసరం లేదా? లా తెలిసినవారు ఇందుకు సమాధానం చెప్పాలి. వంశపారంపర్యంగా తాను ఒక రాజులా జగన్ ఊహించుకుంటున్నారు. ప్రజాధనాన్ని ఈ విధంగా వృథా చేయడం కరెక్టు కాదు. జగన్ ఇంటికి ఉన్న కంచెను యాక్షన్ వేసి వచ్చిన ధనాన్ని ప్రజా సంక్షేమానికి ఉపయోగించాలి. అంతేకాక

నిర్లజ్జగా, నిస్సిగ్గుగా ఉపయోగించుకున్న ప్రజల డబ్బు జగన్‌చే కక్కించాలని ముఖ్యమంత్రిని కోరుతున్నానని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య అన్నారు.

# తిరిగి వస్తుంటే అడ్డుకోవడం ఏమిటి?

- కక్ష సాధింపు చర్యలు. వేధింపుల పర్వం
- అందుకే ఎయిర్‌పోర్టులో నన్ను ఆపారు
- హైకోర్టు ఆదేశాలున్నా, పట్టని పోలీసులు
- రాష్ట్రంలో అరాచక పాలన.. రెడ్‌బుక్ పాలన
- నేను ఏ తప్పు చేయలేదు. ఎందుకు పారిపోతాను?
- స్కిల్‌స్కామ్‌లో ఈడీ దర్యాప్తుపైనా అసత్య ప్రచారం
- రూ.24 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ జప్తు
- అయినా చంద్రబాబుకు కేసులో క్లీన్ చిట్ అని ప్రచారం
- ఏ మాత్రం నైతికత ఉందా? అంతగా తప్పుదోవ పట్టించడమా?
- వైయస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి



తాడేపల్లి,మహానాడు:

నేను విదేశాల నుంచి వస్తుంటే, నన్ను విమానాశ్రయంలో ఆపితే.. నేను నేరం చేసి పారిపోతుంటే ఆపినట్లు.. వారి పైత్యమంతా ఒలక పోస్తున్నారు. డిబేట్లలో దారుణంగా చర్చిస్తున్నారు.

తమకు మీడియాలో బలం ఉంది కాబట్టి, ఏ అబద్ధాన్ని అయినా ప్రచారం చేయొచ్చని అలా చేస్తున్నారు.

నేను, నా కుటుంబంతో ఈనెల 7న ఢిల్లీ నుంచి బాలి వెళ్లి, 14వ తేదీన తిరిగి వచ్చాను. ఢిల్లీ విమానాశ్రయంలో మధ్యాహ్నం 3.30కి ల్యాండ్ అయ్యాను. 6 గం.కు విజయవాడ ఫ్లైట్ క్యాచ్ చేయాల్సి ఉంది.

అక్కడ నన్ను ఇమ్మిగ్రేషన్ వాళ్లు ఆపారు. కారణం మాత్రం చెప్పలేదు. తమకు గుంటూరు ఎస్పీ నుంచి లుక్ అవుట్ సర్క్యులర్ (ఎల్ఓసీ) వచ్చిందని చెప్పారు.

నేను విదేశాలకు వెళ్లడం లేదని, తిరిగి వస్తున్నానని, ఇప్పుడు కూడా విజయవాడకే వెళ్తున్నానని చెప్పినా, తామేం చేయలేమన్నారు. అది వేధింపు తప్ప, మరేదీ కాదు. ఈనెల 25వరకు ఏ చర్య తీసుకోవద్దని హైకోర్టు ఆదేశాలు ఉన్నాయని చెప్పడంతో, మోడిఫికేషన్ చేశారు. దాంతో ఆరోజు ఫ్లైట్ మిస్ అయి, మర్నాడు ఉదయం ఫ్లైట్‌కు విజయవాడ వచ్చాను.

### ఇంత దారుణ వేధింపా?

చట్టం అనేది ఒకటి ఉంటుంది కదా? అధికారం ఉండొచ్చు. కేసులు పెట్టొచ్చు. కానీ కోర్టులు అనేవి ఉన్నాయి కదా? మేము కచ్చితంగా కోర్టును ఆశ్రయిస్తాం. మాకు కోర్టులపై విశ్వాసం ఉంది.

పోలీసు వ్యవస్థను చంద్రబాబు నిర్వీర్యం చేశారు. నిన్న గుంటూరు ఎస్పీ నుంచి ఇమ్మిగ్రేషన్ అధికారులకు నిన్న లెటర్ వచ్చింది. అందులో నన్ను ఆపాల్సిన అవసరం లేదని రాశారు.

నేను బాలి వెళ్లింది ఈనెల 7న అయితే, నాపై లుక్ అవుట్ నోటీస్‌ను ఈనెల 10న ఇచ్చారు. అంటే నేను వెళ్లినట్లు తెలుసుకుని ఆ నోటీసు ఇచ్చారేమో?.

నేను పారిపోతుంటే పట్టుకున్నారని ఆరోపణలు చేశారు. అసలు మేమెందుకు పారిపోతాము. ఏం తప్పు చేశామని? మాపై మీరు తప్పుడు కేసు పెట్టారు. ఆనాడు మీమీద కేసులు పెట్టారంటే, అన్నింటికీ ఆధారాలు ఉన్నాయి. ఇంకా చెప్పాలంటే, ఆధారాలతో సహా అడ్డంగా దొరికినా మీ పెండ్యాల శ్రీనివాస్ నోటీస్ తీసుకుని విదేశాలకు పారిపోయారు.

చంద్రబాబు అరెస్టు కూడా కక్ష సాధింపుతో జరగలేదు. సిట్ దర్యాప్తు తర్వాత పక్కా ఆధారాలతోనే ఆయన్ను అరెస్టు చేశారు. అచ్చెన్నాయుడుపై కేసు కూడా అంతే. అన్ని ఆధారాలతోనే ఆయన్ను అరెస్టు చేశారు.

మేం ఏ తప్పు చేయలేదు. మీ పార్టీ ఆఫీస్‌మీద దాడి ఎప్పుడో మూడేళ్ల క్రితం జరిగింది. అది కూడా ఎందుకు జరిగిందో అందరికీ తెలుసు. అయినా, అంత నిస్సిగ్గుగా ఎలా మాట్లాడుతున్నారు. ఎందుకంత నీచంగా వ్యాఖ్యలు, విమర్శలు చేస్తున్నారు.

ఆ కేసులో నన్ను ఎక్కడో 131వ ముద్దాయిగా చేర్చారు. కేసులో నాపేరు నమోదు చేయడంతో, కోర్టును ఆశ్రయిస్తే, సెప్టెంబరు 20న హైకోర్టు ఆదేశం ఇచ్చింది. అక్టోబరు 25 వరకు నాపై ఏ చర్య తీసుకోవద్దని హైకోర్టు స్పష్టం చేసింది.

మరి అంత క్లియర్‌గా ఆదేశాలు ఉంటే, నేను విదేశాలకు వెళ్లి, తిరిగి వస్తుంటే, ఆపడం ఏమిటి? కోర్టు డైరెక్షన్ వచ్చిన తర్వాత 17 రోజులకు నేను విదేశాలకు వెళ్లి, 24 రోజుల తర్వాత తిరిగి వస్తుంటే, ఎల్ఓసీ పేరుతో ఆపడం ఏమిటి?

రాష్ట్రంలో అసలు ప్రభుత్వం అనేది లేదు. అంతా గుండారాజ్యం. లోకేష్ చెప్పినట్లు రెడ్‌బుక్ రాజ్యాంగం అమలవుతోంది. పోలీసుల వ్యవహారం అలా ఉంటే, ఛానళ్లలో పిచ్చి డిస్కషన్స్ చేస్తూ, అత్యంత దారుణంగా వ్యవహరిస్తున్నారు.

నిన్న చూశారు. స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో ఈడీ ఆస్తులు అటాచ్ చేస్తే.. ఈడీ చంద్రబాబుకు క్లీన్‌చిట్ ఇచ్చినట్లు ప్రచారం చేస్తున్నారు. ఏమైనా కామన్‌సెన్స్ ఉందా?. అక్కడ స్కామ్ జరిగింది కాబట్టే, ఈడీ కేసు దర్యాప్తు చేస్తోంది. ఆస్తుల అటాచ్‌మెంట్ జరుగుతోంది. ఆ కేసు అంత క్లియర్‌గా ఎస్టాబ్లిష్ చేస్తుంటే, చంద్రబాబుకు క్లీన్‌చిట్ ఇస్తూ, తమ మీడియాలో రాయిస్తున్నారు. చంద్రబాబు నేరం చేశాడు కాబట్టే, ఈడీ దర్యాప్తు కొనసాగుతోంది. అయినా దాన్ని క్లీన్‌చిట్ అని సిగ్గు లేకుండా రాస్తున్నారు. అలా జనాన్ని నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు.

అంటే, వారు టార్గెట్ చేసుకున్న వారిని ఎలాగోలా కేసులో ఇరికించేందుకు.. ఎవరినో పట్టుకురావడం, ఏదేదో చెప్పించడం అలవాటుగా మారింది. ముంబై నటిని తీసుకొచ్చి ఎవరెవరి పేర్లో చెప్పించారు.

నిజానికి టీడీపీ ఆఫీస్‌మీద దాడి ఘటనలో అసలు కేసే లేకపోతే, దాన్ని ఇప్పుడు సీఐడీకి అప్పగిస్తారట. చూస్తుంటే దాన్ని దేశద్రోహం కేసుగా తీసుకుపోయే ప్రయత్నం చేస్తున్నట్లు కనిపిస్తోంది. 2024 ఎన్నికలకు ముందు మీడియాను అడ్డుపెట్టుకుని ఎలా రాజకీయాలు చేశారో.. ఇప్పుడు కూడా అధికారంలోకి వచ్చినా, అదే మీడియా సహకారంతో, ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ, తప్పుడు కేసులు పెడుతున్నారు. వేధిస్తున్నారు. జగన్‌ని ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారు. దాంట్లో భాగంగానే, నాపై ఎల్ఓసీ ఉందని, నన్ను విమానాశ్రయంలో ఆపారు.

టీడీపీ ఆఫీస్‌పై దాడి ఘటనలో అసలు కేసు పెట్టడానికి అవకాశం కూడా లేదు. బోట్లతో ప్రకాశం బ్యారేజీని ఢీకొట్టే కుట్ర చేశామని కూడా కేసు పెట్టారు. ఎవరెవరినో తీసుకొచ్చి లోపల వేశారు. వారితో ఎవరెవరి పేర్లో చెప్పించి, కేసులో ఇరికించే ప్రయత్నం చేస్తున్నారు. దీన్ని ప్రజలు గమనించాలి. రాష్ట్రంలో అసలు ప్రభుత్వం ఉందా? కోర్టు ప్రొటెక్షన్ ఉంది కాబట్టి నన్ను ఎయిర్‌పోర్టు నుంచి వదిలేశారు.

# కోడి కాదు... గుడ్డే ముందట!

(వాసు)

'కోడి ముందా? గుడ్డు ముందా?' ఇది సరదాగా అప్పుడప్పుడు వినే మాట.కానీ దీనిపై లోతుగా పరిశీలిస్తే సరైన సమాధానం ఏంటనేది ఎవరూ చెప్పలేరు. ఎందుకంటే కోడి లేకుండా గుడ్డు రాదు.. గుడ్డు లేకుండా కోడి జన్మించదు. దీనిపై ఎన్నో పరిశోధనలు చేసినా ఇప్పటి వరకు సరైన విధంగా ఎవరూ క్లారిటీ ఇవ్వలేదు.

కానీ కొందరు శాస్త్రవేత్తలుమాత్రం దీనికి సమాధానం ఎలాగైనా కనుక్కోవాలని శ్రమించారు. కొన్నేళ్ల పాటు పరిశోధనలు నిర్వహించిన తరువాత చివరకు ఓ విషయం కనుక్కొన్నారు. ఇంతకీ కోడి ముందా? గుడ్డు ముందా? పరిశోధనలు ఏం తేల్చారు? ఆ వివరాల్లోకి వెళితే..

ఈ భూమ్మీద సర్వ జీవులు నివసిస్తాయి. ఒక్కోటి ఒక్కోరకంగా జన్మిస్తాయి. కానీ పక్షి జాతికి చెందిన కొన్ని గుడ్లు పెట్టడం ద్వారా పురుడుపోసుకుంటాయి. ఈ క్రమంలో ఒక పక్షి పుట్టుకకు గుడ్డే కారణం అయినప్పుడు, ముందుగా ఈ భూమ్మీదకు గుడ్డు మాత్రమే వచ్చిందని తేల్చారు.

ఎన్నో ఏళ్ల కిందట భూమ్మీద గుడ్లు ఏర్పడ్డాయని, వీటి ద్వారా అనేక జీవాలు పుట్టుకొచ్చాయని వివరించారు. అయితే పూర్వకాలంలో ఉన్న గుడ్డు పరిమాణం చిన్నగా ఉండేది. అంతేకాకుండా ఇవి సముద్రంలో జెల్లి ఫిష్ లాగా ఉండేవి. వాటి ద్వారానే పక్షి జాతి ప్రారంభమైందని తేల్చారు.

ఈ విషయంపై ఫ్లిండర్స్ యూనివర్సిటీకి చెందిన పాలియోంటాలజిస్ట్ డాక్టర్ ఎలెన్ మాథర్ తీవ్రంగా పరిశోధన చేశారు. ఆ తరువాత చివరకు ఆయన ఒక నిర్ణయానికి వచ్చారు. కోడి కంటే గుడ్డు ముందు వచ్చాయని తేల్చారు.

తాను చేసిన అధ్యయనం ప్రకారం లక్షల ఏళ్ల కిందట గుడ్లు భూమ్మీదకు వచ్చాయని, ఆ తరువాత కోళ్లు జన్మించాయని చెప్పాడు. అయితే ఆదిమానవుడు తన అవసరాల కోసం కోళ్లను తినడం ప్రారంభించారు. ఆ తరువాత కోడి గుడ్లను కూడా ఆహారంగా వినియోగించారు. అయితే కోడితో పాటు గుడ్లు కూడా ఆహారంగా ఉపయోగపడతుండడంతో వీటిలో ఏది ముందుగా పుట్టుంది? అనే విషయంపై తీవ్రంగా చర్చలు జరిగాయి.

అయితే దీనిపై ఇప్పటికే పరిశోధనలు ప్రారంభం అయ్యాయి. కొందరు శాస్త్రవేత్తలు తెలిపిన ప్రకారం.. కోళ్లు మనుషులతో



జన్మించాయని చెప్పారు. కానీ తాజా పరిశోధనల ప్రకారం క్రీస్తు శకం 1250 నుంచి 1650 మధ్యలో కోళ్లను మనుషులు మచ్చిక చేసుకోవడం ప్రారంభించారని తేల్చారు. అంటే 3,500 సంవత్సరాల నుంచి మాత్రమే కోళ్లు మనుగడలో ఉన్నాయని చెప్పారు. అంతకు ముందు ఇవి మనుషులకు అందుబాటులో లేవని అంటున్నారు. కాకపోతే అంతకుముందే గుడ్లు ఉన్నాయని, వీటి ద్వారా కోళ్లు బయటకు వచ్చి అడవుల్లో నివసించేవని చెప్పారు. అడవిలో ముందుగా వచ్చిన కోడి 'రెడ్ జంగల్ ఫౌల్' అని పేర్కొంటున్నారు. ఇది ముందుగా గుడ్డు నుంచి బయటకు వచ్చింది. ఆ తరువాత ఇది వివిధ మార్పులు చెంది మనుషుల వద్దకు చేరింది అని డాక్టర్ మాథర్ తెలిపారు.



## డి ఫాల్టర్లకు ఈ సీజన్లో ధాన్యం కేటాయించం

- క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కమల్లు, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్, మహానాడు:

డి ఫాల్టర్లకు ఎట్టి పరిస్థితుల్లో ఈ సీజన్లో ధాన్యం కేటాయించబోమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ధాన్యం కొనుగోలుపై ఏర్పాటైన సబ్ కమిటీ రెండవ సమావేశంలో వారు స్పష్టం చేశారు.

డిఫాల్టర్లు బియ్యాన్ని మొత్తం త్వరితగతన ప్రభుత్వానికి అందజేయాలని ఆదేశించారు. డి ఫాల్టర్ల విషయంలో కఠిన వైఖరి అవలంబించాలని నిర్ణయించినట్టు తెలిపారు.

సన్న బియ్యం 100 కేజీలు బిల్లింగ్ చేస్తే 58 కిలోల బియ్యం వస్తుందని, 100 కేజీల దొడ్డు ధాన్యాన్ని మిల్లింగ్ చేస్తే 67 కేజీల బియ్యం వస్తుందని , TRANSPORT, కస్టడీ, మిల్లింగ్ చార్జీల విషయంలో గత ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరితో వ్యవహరించిందని మిల్లర్లు సబ్ కమిటీ దృష్టికి తీసుకువచ్చారు.

కమిటీ సభ్యులైన మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు శ్రీధర్ బాబులు onlineలో సమావేశములో పాల్గొన్నారు. సమావేశంలో స్పెషల్ సిఎస్ రామకృష్ణారావు, రఘునందన్ రావు, కమిషనర్ DS చౌహాన్, జిఎం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సూపర్‌సిక్స్ హామీలు ఏమాయె?

- ఏపీకి మోదీ ఇచ్చిన హామీలు మరిచారు
- లోకేష్‌కు పీసీసీ చీఫ్ షర్మిలారెడ్డి ట్వీట్



విజయవాడ,మహానాడు:

ఎన్నికల ముందు కూటమి ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల అమల సంగతి ఏమయిందని ఏపీసీసీ చీఫ్ షర్మిలారెడ్డి ఎక్స్ వేదికగా మంత్రి లోకేష్‌ను ప్రశ్నించారు. ఏపీకి ప్రధాని మోదీ ఇచ్చిన హామీలు అమలు చేయలేదని విమర్శించారు.

సూపర్ సిక్స్ హామీల విషయమై ప్రభుత్వాన్ని నిలదీశారు. 22 లోక్‌సభ సీట్లకు గాను 21 సీట్లు గెలిచి ప్రధాని మోదీకి ఇచ్చిన హామీని నెరవేర్చినందుకు గర్వంగా ఉందన్న మంత్రి నారా లోకేశ్ వ్యాఖ్యలకు స్పందించిన షర్మిల.. ఆయనకు అదే ఎక్స్ ద్వారా ప్రశ్నలు సంధించారు.

"ప్రధాని మోదీ హామీ నెరవేర్చామన్న మీరు ఏపీ ప్రజలకు నెరవేర్చని హామీల గురించి ఎందుకు మాట్లాడటం లేదు? ఫ్రాంక్లీ స్పీకింగ్ టీవీ షోలో మిమ్మల్ని చూడడం చాలా బాగుంది. కానీ ఇప్పుడు రాష్ట్ర ప్రజలకు మీరు ఇచ్చిన హామీలపై మీ ఉద్దేశం ఏంటో స్పష్టంగా చెప్పా లి. కూటమి ప్రభుత్వం ఏర్పాటై 4 నెలలు గడుస్తున్నా, ఇప్పటికీ మీ సూపర్ సిక్స్ హామీలు నెరవేరలేదు. సీఎం చంద్రబాబు ప్రతివారం దేశ రాజధాని ఢిల్లీకి పరుగులు పెడుతున్నప్పటికీ ఒరిగిందేమీ లే దు. రాష్ట్రానికి ప్రధాని ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా నెరవేరలేదు. పోలవరం ప్రాజెక్టు, విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లకు దిక్కులేకుండా పోయింది. వాటి పురోగతి పనులపై మంత్రి లోకేశ్ స్పష్టంగా మాట్లాడితే బాగుంటుంది" అని షర్మిల ఎక్స్ ద్వారా ప్రశ్నలు సంధించారు.

తాళ్లూరు మండలం, విఠలాపురం - తాళ్లురు టౌన్ కి మధ్యలో లో దోర్నాపు వాగు భారీ వర్షాలకు ఉద్ధృతంగా ప్రవహిస్తుండడంతో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి బుధవారం పరిశీలించారు. త్వరలో సంబంధిత ఆర్ అండ్ బి పంచాయతీరాజ్ శాఖలతో మాట్లాడి ప్రజలకు



రాకపోకలకు ఇబ్బంది లేకుండా బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# తులం బంగారం తూచేనా ముఖ్యమంత్రీ?

- గట్టి మేళాలు మోగుతున్నాయి.. వట్టి మాటలు ఇంకెన్నాళ్లు?
- గోల్డ్ షాపుల్లో స్టాక్ లేదా?
- ఆడబిడ్డలు బాధపడితే అరిష్టం
- సీఎం రేవంత్‌కు ఎక్స్ వేదిగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నాస్త్రాలు



హైదరాబాద్,మహానాడు:

లక్షలాది లగ్గాలు జరిగే మ్యారేజ్ సీజన్ మళ్లా వచ్చింది..ఈ సారి కూడా తులం బంగారం తూచ్ తూచేనా ముఖ్యమంత్రీ ?శుభ ముహుర్తాలతో పెళ్లి సందడి మొదలైంది.. మరి మీ కల్యాణ మస్తు కానుక అమలుకు సుముహూర్తం దొరకట్లేదా ? పదిగ్రాముల పసిడి ఆశజూపి ఆడబిడ్డల ఓట్లు వేయించుకున్నావ్..ఆడిన మాట తప్పి పచ్చని పందిళ్ల సాక్షిగా పచ్చి దగా చేస్తున్నావ్.

కనకపు సింహాసనమున కూర్చున్నాక...కనకం హామీని మర్చిపోయావా? లంకె బిందెలు దొరకలేదన్న నైరాశ్యంతో నవ వధువులకు ఇవ్వాల్సిన పుత్తడిని ఎగ్గొట్టడం భావ్యమా?పేదింటి పెండ్లి కూతుళ్లకు టన్నుల కొద్ది గోల్డ్ బాకీ పడ్డావ్ నీవు... ఒలంపిక్స్‌లో మోసాల పోటీలు పెడితే నీకు గోల్డ్ మెడల్ గ్యారెంటీ..!

గట్టి మేళాలు మోగుతున్నాయి ..వట్టి మాటలు ఇంకెన్నాళ్లు..గోల్డ్ షాపుల్లో స్టాక్ లేదా..? బంగారు గనుల్లో తవ్వకాలు ఆగిపోయినయా? వాగ్దానం చేసి వంచించడం మంచిది కాదు..ఆడబిడ్డలు బాధపడితే అరిష్టం..ఈ సీజన్‌లోనైనా తులం బంగారం పథకాన్ని ప్రారంభించండి..!

# అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలకు పెద్ద పీట

### డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మహానాడు: అభివృద్ధి పనుల్లో రాజీ పడకుండా నాణ్యతా ప్రమాణాలకు పెద్ద పీట వేయాలని, అప్పుడే ఆ నిర్మాణాలు పది కాలాలపాటు ఉంటాయని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) దర్శి నియోజక వర్గ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. జోరువానలో కూడా బుధవారం తాళ్లూరు మండలంలో తురకపాలెం, దారంవారి పాలెం,



మాధవరం గ్రామాల్లో అభివృద్ధి పనులకు ఆమె శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా గ్రామాల అభివృద్ధి కోసం చేపట్టిన పల్లె పండుగలో భాగంగా వేల కోట్లాది రూపాయలు మంజూరు చేసిందని తెలిపారు.

దర్శి నియోజకవర్గంలో దాదాపు 15 కోట్ల రూపాయల పనులను ప్రారంభిస్తున్నామని, ఊరూరా సిమెంట్ రోడ్లు, డ్రైన్లు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్టు చెప్పారు.

గత వైసీపీ పాలకులు రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసి అప్పుల్లో కూరుకుపోయేందుకు విధ్వంసం సృష్టించారని, అందుకు భిన్నంగా



ముఖ్యమంత్రి, ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తు ప్రదాత నారా చంద్రబాబు నాయుడు, పంచాయతీలకు జీవంపోసేందుకు ముందుకు సాగుతున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, యువనేత, యువతకు స్ఫూర్తి ప్రదాత లోకేష్ సారథ్యంలో నడుస్తున్న నాలుగు నెలల కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు.

దర్శి నియోజకవర్గంలో గత ప్రభుత్వంలో జరిగిన నిధులు దుర్వినియోగంపై విచారణ చేపడతామని లక్ష్మి చెప్పారు. ఈ కార్యక్రమంలో యువనేత డాక్టర్ కడియాల లలిత్ సాగర్, మాజీ శాసన సభ్యులుడు నారపుశెట్టి పాపారావు, ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, పార్టీ మండల అధ్యక్షుడు బొమ్మిరెడ్డి ఓబుల్ రెడ్డి, ఎంపీడీవో ఆఫీస్ సిబ్బంది, పంచాయతీల కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

4

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 17, అక్టోబర్ 2024 ||





# 'ప్రజాదర్బార్'...

## సమస్యల పరిష్కార వేదిక!





- ప్రజా విజ్ఞప్తులపై అప్పటికప్పుడే లోకేష్ ఆదేశాలు
- మంత్రి చొరవ పట్ల బాధితుల హర్షం
- 42వ రోజు మంత్రి నారా లోకేష్‌కు విన్నపాల వెల్లువ

**అమరావతి, మహానాడు:**
గత వైసీపీ ప్రభుత్వంలో సమస్యల పరిష్కారం కోసం చెప్పులు అరిగిపోయాలా తిరిగిన ప్రజలకు కూటమి ప్రభుత్వంలో మంత్రి నారా లోకేష్ చేపట్టిన 'ప్రజాదర్బార్' అండగా నిలుస్తోంది. ఉండవల్లిలోని నివాసంలో మంగళగిరితో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు 42వ రోజు బుధవారం నిర్వహించిన 'ప్రజాదర్బార్'కు తరలివచ్చారు. మంత్రి నారా లోకేష్ ను స్వయంగా కలిసి తమ సమస్యలను విన్నవించారు. ప్రజా విజ్ఞప్తులనుపరిశీలించిన మంత్రి.. ఆయా విన్నపాల పరిష్కారం కోసం అప్పటికప్పుడే సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. బాధితులకు అండగా నిలిచేందుకు మంత్రి చూపిస్తున్న చొరవ పట్ల వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### మంగళగిరి నియోజకవర్గం నుంచి వచ్చిన విజ్ఞప్తులు

- తీవ్రఅనారోగ్య సమస్యలతో బాధపడుతున్న తనకు ఎలాంటి ఆధారం లేదని, ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని దుగ్గిరాల మండలం రేవేంద్రపాడుకు చెందిన పి.సాంబశివరావు విజ్ఞప్తి చేశారు.
- హెచ్ఐవీతో బాధపడుతున్న తనకు మందుకు కొనుగోలు చేసేందుకు కూడా ఆర్థిక స్థోమత లేదని, పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవడంతో పాటు ఇల్లు మంజూరు చేయాలని యర్రబాలెంకు చెందిన షేక్ నసీమ కోరారు.
- పక్షవాతంతో బాధపడుతున్న తనకు పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని కుంచనపల్లికి చెందిన బి.కృపారావు విజ్ఞప్తి చేశారు.
- ఇంజనీరింగ్ చదివిన తమ కుమారుడికి ఏదైనా ఉద్యోగ అవకాశం కల్పించాలని తాడేపల్లి మండలం నులకపేటకు చెందిన ఏ.పెద్దిరాజు కోరారు.
- గత ప్రభుత్వం నిలిపివేసిన రైతు కూలీ పెన్షన్ ను పునరుద్ధరించాలని యర్రబాలెంకు చెందిన సీహెచ్ రమాదేవి విజ్ఞప్తి చేశారు. ఆయా వినతి పత్రాలను పరిశీలించి, తగిన చర్యలు తీసుకుంటామని అర్జీదారులకు మంత్రి హామీ ఇచ్చారు.

### రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన విజ్ఞప్తులు

- ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరులోని పులివాగు ఆక్రమణలు తొలగించి, కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని గ్రామానికి చెందిన గుంటక సుబ్బారెడ్డి మంత్రి నారా లోకేష్ ను కలిసి ఫిర్యాదు చేశారు. పులివాగు ఆక్రమణలతో తమ పంటలు ప్రతి ఏడాది ముంపునకు గురై తీవ్రంగా నష్టపోతున్నాం. పులివాగు హిందూ శ్మశాన వాటిక నుంచి విజయవాడ-భద్రాచలం రోడ్డుపై నిర్మించిన వంతెన వరకు ఇరువైపులా భారీగా ఆక్రమణలకు గురై కుచించుకుపోయింది. దీంతో వర్షాకాలంలో సంభవిస్తున్న వరదలకు పంట పొలాలు నీట మునుగుతున్నాయి. అధికారులకు విన్నవించినా ఫలితం లేదు. వరదల బారిన పడకుండా గ్రామాన్ని రక్షించాలని కోరారు.
- కడప జిల్లా కలసపాడు మండలం ముద్దంవారిపల్లికి చెందిన గ్రామస్థులు మంత్రి నారా లోకేష్ ను కలిశారు. శంకవరం గ్రామ రెవెన్యూ పరిధిలో తమకు వారసత్వంగా సంక్రమించిన సుమారు 20 ఎకరాల ఈనాం భూములను సగిలి బాలచిరంజీవి, సగిలి పుల్లయ్య, మేక ఓబయ్య, దేవరాజు, మరికొందరు కలిసి ఆక్రమించారని ఫిర్యాదు చేశారు. ఫోర్జరీ డాక్యుమెంట్లతో సదరు భూములను ఆన్ లైన్ లో నమోదు చేయించి.. తమను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విచారించి తగిన న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.
- తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో మూడేళ్ల నుంచి పనిచేస్తున్న 30 మంది బోధనేతర సిబ్బందిని ఉద్యోగాల నుంచి తొలగించారని, తిరిగి తమను విధుల్లోకి తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని నాన్ టీచింగ్ సిబ్బంది మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు.
- ఎన్టీఆర్ జిల్లా కొత్తపేటలోని తమ 1.10 ఎకరాల భూమిని గరిమెళ్ల నరసింహారావు అనే వ్యక్తి కబ్జా చేసి ఇబ్బందులకు గురిచేస్తున్నారని, విచారించి తగిన న్యాయం చేయాలని గుదె వెంకటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. అధికారులకు విన్నవించినా ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వృద్ధాప్యంలో ఉన్న తమకు న్యాయం చేయాలని కన్నీటిపర్యంతమయ్యారు.
- ఇటీవల విజయవాడలో సంభవించిన వరదలకు తమ ఇళ్లు నీట మునిగి ఇంట్లోని సామగ్రి, నిత్యావసరాలు పాడైపోయాయని, ద్విచక్రవాహనాలు దెబ్బతిని తీవ్రంగా నష్టపోయామని, పరిహారం అందించి ఆదుకోవాలని నందమూరి నగర్, అంబాపురానికి చెందిన పలువురు బాధితులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు.
- ప్రకాశం జిల్లా యర్రగొండపాలెంకు చెందిన వెన్నెం బాలగంగాధర్ తిలక్ మంత్రి నారా లోకేష్ ను కలిశారు. 45 ఏళ్ల క్రితం తాము కొనుగోలు చేసిన 10.39 ఎకరాల వ్యవసాయ భూమిని నిషేధిత జాబితాలో చుక్కల భూమి కింద చేర్చారని, విచారించి తమ భూమిని నిషేధిత జాబితా నుంచి తొలగించాలని విజ్ఞప్తి చేశారు. ఆ భూమిని దశాబ్దాలుగా సాగుచేసుకుంటున్నామని, పట్టాదారు పాసు పుస్తకం కూడా మంజూరైందని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. రెండేళ్లుగా అధికారుల చుట్టూ తిరుగుతున్నా ప్రయోజనం లేదని వాపోయారు. వినతులను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.







































జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 17, అక్టోబర్ 2024



## రాష్ట్రాభివృద్ధే ఎన్డీయే సర్కారు ధ్యేయం

- ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

**సత్తెనపల్లి, మహానాడు:**
రాష్ట్రాభివృద్ధే ఎన్డీయే సర్కారు ధ్యేయమని, ఇందులో భాగంగానే మ్యానిఫెస్టోలో ఇచ్చిన ప్రతి అంశాన్ని నెరవేర్చి తీరుతామని, పేదలకు, రైతులకు, మహిళా సంక్షేమానికి ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. ఈ మేరకు ఆయన ముప్పాళ్ల మండలం, ముప్పాళ్ల గ్రామంలో జరిగిన పల్లె పండుగ వారోత్సవాల్లో పాల్గొని, మాట్లాడారు. ఒక్క ఛాన్స్ అని జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని 20 ఏళ్ళ వెనక్కి నెట్టేశారని మండిపడ్డారు.

రాష్ట్రంలో అభివృద్ధి పనులకు కూటమి సర్కారు శ్రీకారం చుట్టిందని, ఐదేళ్ల పాటు వైసీపీ విధ్వంస పాలన కొనసాగిన తర్వాత, మళ్ళీ పల్లెలు అభివృద్ధి బాట పడుతున్నాయన్నారు. ముప్పాళ్ల గ్రామంలో రూ.10 లక్షలు, మాదల గ్రామంలో రూ.37 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సిసి డ్రైన్స్, సీసీ రోడ్ల పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.





తెలుగుదేశం పార్టీ(టీడీపీ) విశాఖ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో ఎమ్మెల్యే గణబాబు పార్టీ సభ్యత్వ నమోదుపై శిక్షణా కార్యక్రమం జరిగింది. శిక్షణా కార్యక్రమం అనంతరం గణబాబు మాట్లాడుతూ టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలని, నియోజకవర్గ పరిధిలోని ప్రతి వార్డులో వార్డు కార్పొరేటర్లు, ప్రెసిడెంట్, సెక్రటరీలు, బూత్ కన్వీనర్లు, యూనిట్ ఇంచార్జీ, క్లస్టర్, తదితరులు అత్యధిక సంఖ్యలో సభ్యత్వాలు నమోదు చేపట్టాలని కోరారు.

## వినుకొండలో 'కాల్ యువర్ ఎమ్మెల్యే'!

**వినుకొండ, మహానాడు:**
నియోజకవర్గంలోని ప్రజా సమస్యల పరిష్కారానికి వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు కాల్ యువర్ ఎమ్మెల్యే ప్రోగ్రాంను ప్రవేశపెట్టారు. స్థానిక తిమ్మాయపాలెం రోడ్డు కన్వర్షన్ హాల్లో జరిగిన నియోజకవర్గ విస్తృత స్థాయి



సమావేశంలో బ్రోచర్‌ను బుధవారం మాజీ మంత్రి ఆలపాటి రాజా, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్సీ రామకృష్ణ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యుడు మక్కెన మల్లికార్జున రావు, బీజేపీ నాయకులు మేడం రమేష్, జనసేన పార్టీ సమన్వయకర్త నాగ శ్రీను రాయల్, జనసేన నాయకులు నిశంకర్ శ్రీనివాసరావు, నాయుకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



అమరావతి మండలంలో బుధవారం జరిగిన పల్లె పండుగ కార్యక్రమంలో పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎనికేపాడులో 1 కోటి రూపాయల వ్యయంతో నిర్మించనున్న బిటి రోడ్డు, అమరావతిలో 50 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిసి రోడ్లు, డ్రైనేజీల పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.



జగ్గయ్యపేట నియోజకవర్గం, నందిగామ మండలం, గోల్లమూడి గ్రామంలో బుధవారం 'పల్లె పండుగ' కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ నిధుల నుండి 20 లక్షల రూపాయలతో సిసి రోడ్లు, డ్రైన్ ల నిర్మాణానికి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య స్థానిక నేతలతో కలిసి భూమి పూజ చేశారు.



'పల్లె పండుగ'లో భాగంగా బంటుమిల్లి మండలం, నాగేశ్వరావుపేట, మల్లేశ్వరం గ్రామాల్లో నిర్మించనున్న సిమెంట్ రోడ్లకు పెడన నియోజకవర్గ కాగిత కృష్ణ ప్రసాద్ శంకుస్థాపన చేశారు. అలాగే, నాగేశ్వరావుపేట పంచాయతీలో రైతు భరోసా కేంద్రం, సచివాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.



నరసరావుపేట మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శంకుస్థాపన చేసిన పనులన్నింటినీ సంక్రాంతి నాటికి పూర్తి చేసేందుకు ప్రణాళిక రూపొందించామన్నారు.

### నాకు జగన్ అండ ఉంది...

# మళ్ళీ డబ్బులు అడిగితే చంపేస్తా!

- తీసుకున్న డబ్బులు ఇవ్వాలని బతిమాలితే వార్నింగులు
- రీ సర్వే జిమ్మిక్కులు.. తిప్పలు పడుతున్న భూ బాధితులు
- సమస్యల పరిష్కారానికి మంగళగిరి గ్రీవెన్స్‌కు తరలివచ్చిన అర్జీదారులు
- వినతులు స్వీకరించి.. పరిష్కారానికి కృషి చేసిన నేతలు

**మంగళగిరి, మహానాడు:**
ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వమని అడిగితే వేమవరపు వరలక్ష్మి, ఆమె భర్త శ్రీనివాసరావులు తమను బెదిరిస్తున్నారని.. నాకు మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి, సజ్జల, సుచరిత,



నందిగామ సురేష్, విడదల రజినీలతో సాన్నిహిత్యం ఉందని చెబుతూ తమను భయపెడుతున్నారని.. ఇకపై ఇంటికొచ్చి డబ్బులు అడిగితే చంపేస్తామంటున్నారని.. కులం పేరుతో నీచంగా దూషిస్తున్నారని తమకు న్యాయం చేయాలని పిల్లి విజయకుమారి, కొట్టె ఆదిలక్ష్మిలు మంగళగిరి తెలుగుదేశం పార్టీ(టీడీపీ) కేంద్ర కార్యాలయంలో బుధవారం జరిగిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో నేతలు మాజీ మంత్రి జవహర్, పీలా గోవింద్ సత్యనారాయణ, రాష్ట్ర క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు స్వామిదాసులకు వినతి ఇచ్చి న్యాయం చేయాలని వేడుకున్నారు. వెంటనే నేతలు స్థానిక ఎస్పీతో ఫోన్లో మాట్లాడి సమస్యను వివరించి పరిష్కరించాలని కోరారు. వచ్చిన అర్జీదారుల నుండి వినతులు స్వీకరించి సమస్యలపై సంబంధిత అధికారులతో ఫోన్లలో వెంటనే మాట్లాడి పరిష్కారానికి కృషి చేశారు.

- కోర్టుభూమి తమదే అని చెప్పినా వైసీపీ నాయకులు




ముసలప్పకుమారుడు నారాయణరెడ్డి, కృష్ణారెడ్డిలు తమ భూమి తాము రిజిస్ట్రేషన్ చేసుకుంటుంటే ఇబ్బంది పెడుతున్నారని.. బూతులు తిడుతూ భయబ్రాంతులకు గురి చేస్తున్నారని.. వీరి నుండి రక్షణ కల్పించి న్యాయం చేయాలని పుట్టపర్తి నియోజకవర్గం పుట్టపర్తికి చెందిన ఎం. వీరారెడ్డి కోరారు.

- గతంలో రిజిస్ట్రర్ అయిన తమ భూమిని నేడు చుక్కల భూమిగా చూపిస్తున్నారని.. దానివలన తాము పొలం



అమ్ముకోలేకపోతున్నామని తాము అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్నామని, తమకు ఆ పొలమే దిక్కని వెంటనే భూ సమస్యను పరిష్కరించి న్యాయం చేయాలని బాపట్ల జిల్లా



పర్చూరుకు చెందిన శ్రీరాం వెంకటసుబ్బారావు గ్రీవెన్స్ లో నేతలను కలిసి విన్నవించారు.

- నెల్లూరు జిల్లా, దస్తగిరి మండలం బాడుగుడిపాడులో తమ తండ్రి కొనుగోలు చేసిన పొలాన్ని అధికారులే అన్యాక్రాంతం చేసి తమకు సంబంధం లేదంటున్నారని.. తాము ఎన్నిసార్లు తిరిగినా పట్టించుకోవడం లేదని.. తమకు ఆ పొలమే ఆధారమని న్యాయం చేయాలని పర్చూరు మండలం ఉప్పుటూరుకు చెందిన శికాకొల్లిహైమనందకుమార్ నేతలకు విజ్ఞప్తి చేశారు.
- బాపట్ల జిల్లా, బాపట్ల మండలం పూండ్ల గ్రామంలో 2013 నుండి 2018 వరకు పలు అభివృద్ధి పనుల్లో భాగంగా చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణానికి సంబంధించిన బిల్లులు నేటికి రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, దానికి సంబంధించిన బిల్లులు ఇప్పించి ఆదుకోవాలని ఆ ఊరి సర్పంచ్ నేతలకు అర్జీ ఇచ్చి వేడుకున్నారు.
- కృష్ణా జిల్లా, పామర్రు మండలం, రిమ్మనపూడి గ్రామానికి చెందిన తుమ్మల హరిబాబు, తుమ్మల సత్యానారాయణలు విజ్ఞప్తి చేస్తూ.. గత ప్రభుత్వం చేపట్టిన రీ సర్వే వలన తమ ఆస్తులు ఒకరివిమరొకరికి మారాయని వాటిని సరిచేయాలని గ్రీవెన్స్‌లో వేడుకున్నారు.
- తాను తన చెల్లి అనాథలమని.. తల్లిదండ్రులు లేరని తమ చదువుకు ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని ఎన్టీఆర్ జిల్లా ఏకొండూరు మండలం కోదూరు గ్రామానికి చెందిన మోదుగు తేజ గ్రీవెన్స్ లో నేతలను అభ్యర్థించారు.
- కొండవీటి వాగు ఎత్తిపోతల పథకంలో భాగంగా ల్యాండ్ పూలింగ్ లో ప్రభుత్వం తీసుకున్న భూమిని పలువురు ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారని.. వారిపై చర్యలు తీసుకోవాలని మంగళగిరి తాడేపల్లికి చెందిన స్థానిక నివాసి ఫిర్యాదు చేశారు.
- తూర్పు గోదావరి జిల్లా, రాజమహేంద్రవరానికి చెందిన కొండేటి బాలాజీ విజ్ఞప్తి చేస్తూ.. ప్రతిమా ఇన్ఫ్రాస్ట్రక్చర్ ద్వారా ఇసుకను ట్రాన్స్ పోర్టు చేసిన రూ.15 లక్షలు రావాల్సినవి అడగ్గా.. తనకు డబ్బులు ఇవ్వకుండానే అంతా సెటిల్ చేశామని చెబుతున్నారని.. తాను దివ్యాంగుడినని, తనకు రావాల్సిన డబ్బులు ఇప్పించి ఆదుకోవాలని వేడుకున్నారు.

# రెండు చీరలన్నారు... ఉన్న చీర పోయింది

- చేప పిల్లలు ఎందుకు వేయడం లేదు?
- ప్రముఖుల భూములు ఉన్నాయి అని అలైన్మెంట్ మార్చారు
- కాంట్రాక్టర్ల లాభం కోసం 20 వేల కోట్ల భారాన్ని ప్రజలపై వేస్తున్నారు
- అలైన్మెంట్ మార్చడం వల్ల 20 వేల కోట్లు ఎక్కడి నుంచి తెస్తారు ?
- మీ లాభం కోసం 20,000 కోట్ల అప్పు చేస్తారా?
- మాజీ మంత్రి హరీష్ రావు

**హైదరాబాద్,మహానాడు:**
రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తరువాత, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక్క చీర కాదు, మేము అధికారంలోకి వస్తే రెండు చీరలు ఇస్తామని చెప్పారు. బతుకమ్మ రోజు ఒక్క చీర కాదు కదా ఉన్న చీర కూడా బంద్ పెట్టారు. అధికారంలోకి వస్తే రైతు బంధు రూ.10,000 కాదు. రూ.15,000 ఇస్తామని చెప్పి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు.కేసీఆర్ కిట్ బంద్ చేశారు.

చేప పిల్లలు చెరువుల్లోనే వదలడం లేదు. చేప పిల్లలు తక్కువగా పోవాలని అధికారులు ఆదేశాలు ఇస్తున్నారు. చేప పిల్లలకు టెండర్ పిలవలేదు. ముదిరాజ్‌లకు, గంగపుత్రులకు తీవ్రమైన అన్యాయం చేసింది ఈ ప్రభుత్వం.మార్పు మార్పు అని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇవాళ ఈ మార్పులు చేస్తోంది.

రెండు చీరలు అన్నారు, ఉన్న చీర పోయింది. డబుల్ చేప పిల్లలు చెరువుల్లో వేస్తామనీ చెప్పి ఒక్క చేప పిల్ల కూడా చెరువుల్లో వేయలేదు. ఇదీ మార్పు. చెరువులు పూర్తిగా నిండినప్పటికీ చేప పిల్లలు ఎందుకు వేయడం లేదు? ఆగస్టు లో పోయాల్సిన చేప పిల్లలను అక్టోబర్ వచ్చినా పోయలేదు.

మేము 100కోట్లు ఖర్చు చేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం చేప పిల్లల కోసం బడ్జెట్ లో పెట్టింది 16కోట్లు.

రీజనల్ రింగ్ రోడ్ మా హయంలో ఉత్తర, దక్షిణ భాగం రెండు భాగాలుగా ప్రతిపాదన చేశాం. ఉత్తర భాగం 158 కిలోమీటర్లు కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది. భూసేకరణ కోసం 3A ద్వారా నోటిఫికేషన్లు ఇవ్వటం జరిగింది. ఖర్చు మాత్రం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కలిసి సగం భరించేలా ప్రతిపాదన. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 10 నెలలు అవుతోంది, భూసేకరణ చేయడం లేదు.ఎందుకు ఆలస్యం జరుగుతోంది? ఉత్తర భాగంలో యుద్ధ ప్రాతిపదికన మార్కెట్ విలువ ప్రకారం రైతులకు డబ్బులు చెల్లించాలి.

ICT వారికి దక్షిణ భాగంలో అలైన్మెంట్ ఫైనల్ చేయమని నేషనల్ హైవే అథారిటీ వారు చెప్పారు. 182 కిలోమీటర్ల



అలైన్మెంట్ పూర్తి చేసింది. దక్షిణభాగం అలైన్మెంట్ పూర్తిగా మార్చారు. ప్రముఖుల భూములు ఉన్నాయి అని అలైన్మెంట్ మార్చారు. ఒక్కసారి ఫైనల్ చేసిన అలైన్మెంట్ ని నేషనల్ హైవే అథారిటీ వారు ఒప్పుకోరు అని తెలిసి రాష్ట్ర ప్రభుత్వం అలైన్మెంట్ మార్చింది.

అలైన్మెంట్ మార్చడం వల్ల 182 కిలోమీటర్ల నుంచి 198 కిలోమీటర్లకు పెరిగింది. కాంట్రాక్టర్ల లాభం కోసం 20 వేల కోట్ల భారాన్ని రాష్ట్ర ప్రజలపై వేస్తున్నారు. రుణమాఫీ కోసం అప్పు పుట్టడం లేదని మంత్రి తుమ్మల అంటున్నారు. అలైన్మెంట్ మార్చడం వల్ల 20 వేల కోట్లు ఎక్కడి నుంచి తెస్తారు మరి? మీ లాభం కోసం 20,000 కోట్ల అప్పు చేస్తారా?

# గుజరాత్ రైతులే దేశభక్తులా?

- తెలంగాణ రైతులు దేశ అభ్యున్నతికి కృషిచేయడం లేదా ?
- తెలంగాణ పత్తి కన్నా గుజరాత్ పత్తి నాణ్యమైనది కాదని సీసీఐ పేర్కొన్నది
- కేసీఆర్ ప్రభుత్వం మీద ఒంటికాలితో లేచిన మేధావులు ఎక్కడ ఉన్నారు ?
- విధ్వంసపాలకుడు రేవంత్
- తెలంగాణ భవన్‌లో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో వ్యవసాయ శాఖ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**హైదరాబాద్,మహానాడు:**
గుజరాత్‌లో ఉన్న పత్తి ధర తెలంగాణ రైతుల పత్తికి ఇవ్వాలి. తెలంగాణ నుండి ఉన్న కేంద్రమంత్రులు ఇద్దరూ ఈ విషయంలో చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేస్తున్నాం. రాష్ట్రంలో సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఇంకా ఎందుకు తెరవలేదు ?

వానల మూలంగా పత్తిని స్టాక్ పెట్టుకోలేక తెలంగాణ రైతులు సతమతం అవుతున్నారు.దళారుల చేతుల్లోకి రైతులను నెట్టేందుకే రాష్ట్ర ప్రభుత్వం సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదు. దిక్కులేని పరిస్థితులలో రైతులు, మద్దతుధర క్వింటాలు పత్తికి రూ.7521కి బదులు రూ.5500కు అమ్ముకుంటున్నారు

గుజరాత్ రాష్ట్రంలో క్వింటాలు పత్తి రూ.8257కు కొంటున్నారు. గుజరాత్ పత్తికి రూ.8257 ఎందుకు? తెలంగాణ రైతులకు రూ.7521 ఎందుకు? గుజరాత్ రైతులే దేశభక్తులా? తెలంగాణ రైతులు దేశ అభ్యున్నతికి కృషిచేయడం లేదా? రాష్ట్రానికి ఉన్న ఇద్దరు కేంద్రమంత్రులు ఎన్నడైనా రైతుల సమస్యల మీద దృష్టిపెట్టారా ?

కేసీఆర్ మీద విమర్శలు చేయడం తప్ప మీరు ఇంత వరకు ఏం చేశారు ?

ఇద్దరు కేంద్ర మంత్రులు వెంటనే గుజరాత్‌లో ఉన్న పత్తి ధర తెలంగాణకు అందేలా కృషిచేయాలి. వెంటనే సీసీఐ కొనుగోలు కేంద్రాలు తెరిపించాలి.

మూసీ ప్రక్షాళనకు అడ్డొస్తే పండబెట్టి తొక్కుతా.దగ్గరుండి



పనిచేయిస్తా అంటున్న ముఖ్యమంత్రి రాష్ట్రంలో రెండున్నర కోట్ల మంది ఆధారపడ్డ వ్యవసాయ రంగం పట్ల బాధ్యత లేదా ? రైతుబంధు జాడలేదు, క్వింటాలుకు రూ.500 వడ్ల బోనస్ ఊసులేదు. పండిన ధాన్యానికి బోనస్ కోసం వడ్ల నాణ్యత పేరుతో ఆంక్షలు విధిస్తున్నారు.

ఒక్కనాడైనా తెలంగాణ రైతుల ప్రయోజనాల కోసం సీఎం, వ్యవసాయ శాఖా మంత్రి డిమాండ్ చేశారా? లాంగ్ స్టేబుల్ పేరుతో గుజరాత్ పత్తి నాణ్యత అంటున్నారు. తెలంగాణ పత్తి కన్నా గుజరాత్ పత్తి నాణ్యమైనది కాదని సీసీఐ పేర్కొన్నది.

పేదల ఇండ్లు కూల్చడమే ఈ ప్రభుత్వానికి మొదటి ప్రాధాన్యతనా ? ప్రభుత్వాన్ని నడపడానికి అప్పులు తెస్తున్నాం అని చెబుతూ .. రూ.లక్షన్నర కోట్లతో మూసీని ప్రక్షాళన చేస్తాం అని చెప్పడం దేనికి సంకేతం? ప్రభుత్వమే పేదల ఇండ్లను కూలగొడుతూ నేరపూరిత చర్యలకు దిగడం సమంజసమేనా ?

నాలుగేళ్ల పిల్లలు కూడా తమ పుస్తకాలు తీసుకుంటాం అని కోరితే రాతిగుండెలు కూడా కరుగుతాయి. కానీ ఈ ప్రభుత్వం మాత్రం కరగడం లేదు ప్రజల ఇండ్లు కూల్చడం విప్లవచర్యనా ? రేవంత్‌ను విప్లవకారుడుగా పోల్చడం అవివేకం. విధ్వంస పాలకుడుగా రేవంత్ చరిత్రలో నిలబడతాడు

కేసీఆర్ ప్రభుత్వం మీద తొమ్మిదిన్నరేళ్లలో ఒంటికాలితో లేచిన మేధావులు, ఇప్పుడెందుకు నోరుమూసుకున్నందుకు సిగ్గుతో తలవంచుకోవాలి. ప్రజల జీవితాలు అతలాకుతలం అవు తుంటే వారు ఎక్కడ ఉన్నారు ? బీఆర్ఎస్ పార్టీ హయాంలో ప్రభుత్వ మద్దతు ధరకు మించి ప్రైవేటులో పత్తిని రైతులు అమ్ముకున్నారు

కాంగ్రెస్ ప్రభుత్వంలో కేవలం 44 లక్షల ఎకరాలలో పత్తి సాగు చేశారు .. బీఆర్ఎస్ హయాంలో రైతులను ప్రోత్సహించి 60 లక్షల పైచిలుకు ఎకరాలకు పత్తి సాగును తీసుకెళ్లాం.పత్తి విస్తీర్ణం పెంపునకు తెలంగాణ ఏర్పాటు తర్వాత తీవ్రంగా కృషిచేశాం.

తెలంగాణ పత్తి నాణ్యతతో సీసీఐ ఖ్యాతి పెరిగింది అని.. సీసీఐకి వచ్చిన అధిక లాభాలు తెలంగాణ పత్తి నాణ్యత మూలంగానే లభించాయని సాక్షాత్తూ సీసీఐ అధినేత గతంలో చెప్పారు. ప్రెస్ మీట్‌లో మాజీ కార్పోరేషన్ చైర్మన్ రజనీ సాయిచంద్, బీఆర్ఎస్ నేత కురువ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ గురువారం 17, అక్టోబర్ 2024 ‖





జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్కని మర్యాదపూర్వకంగా కలిసి, ఈ నెల 19న జరిగే మ్యూజికల్ కార్యక్రమానికి సీఎం, డిప్యూటీ సీఎంలను ఆహ్వానించిన సినీ సంగీత దర్శకుడు దేవిశ్రీప్రసాద్.



## ప్రగతి కోసమే పల్లె పండుగ

- పల్లె పండుగతో గ్రామాలకు పూర్వ వైభవం
- శంకుస్థాపన చేసిన పనులన్నింటినీ సంక్రాంతి నాటికి పూర్తి చేసేందుకు ప్రణాళిక
- నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**నందిగామ,మహానాడు:** పల్లెలకు పూర్వవైభవం తెచ్చేందుకే పల్లె పండుగ పేరుతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని నందిగామ శాసనసభ్యులు శ్రీమతి తంగిరాల సౌమ్య తెలిపారు. బుధవారం మండలంలోని కమ్మవారిపాలెం, రాఘవాపురం, పల్లగిరి గ్రామాల్లో సీసీ రోడ్డు పనులకు జనసేన పార్టీ సమన్వయకర్త శ్రీమతి తంబళ్లపల్లి రమాదేవి అధికారులు మరియు కూటమి నేతలతో కలసి భూమి పూజ చేశారు. తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, రాష్ట్రంలో అధికారం చేపట్టిన వంద రోజుల్లోనే పెద్ద ఎత్తున గ్రామాలకు ప్రభుత్వం నిధులు విడుదల చేసిందన్నారు. ఒక పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చిందన్నారు. మండలంలో 5 కోట్లతో అభి వృద్ధి పనులు చేస్తున్నట్లు ప్రకటించారు. సుమారు రూ.60లక్షలతో కమ్మవారి పాలెం, రాఘవాపురం, పల్లగిరి గ్రామాల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు.

## జమ్మూకశ్మీర్ సీఎంగా ఒమర్ అబ్దుల్లా ప్రమాణస్వీకారం

**శ్రీనగర్:** జమ్మూకశ్మీర్ సీఎంగా నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ అగ్రనేత ఒమర్ అబ్దుల్లా బుధవారం ప్రమాణస్వీకారం చేశారు. శ్రీనగర్‌లోని షేర్-ఇ- కశ్మీర్ ఇంటర్నేష నల్ సెంటర్‌లో ఒమర్ అబ్దుల్లాతో లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్‌సిన్హా ప్రమాణస్వీకారం చేయించారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీతో పాటు పీడీపీ చీఫ్ మెహబూబా ముఫ్తీ, డీఎంకే ఎంపీ కనిమొళి కరుణానిధి, ఆప్ నేత సంజయ్ సింగ్, ఎన్సీపీ-ఎన్సీపీ ఎంపీ సుప్రియా సూలే, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్, సీపీఐ నేత డీ రాజా ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు.




## తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్‌గా ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి

**హైదరాబాద్,మహానాడు:** తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్‌గా ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి, వైస్ చైర్మన్‌గా ప్రొఫెసర్ ఇటిక్యాల పురుషోత్తంను నియమిస్తూ ప్రభుత్వం ఉత్త ర్వులు జారీ చేసింది. ఈ మేరకు విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ




బుర్రా వెంకటేశం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకం తక్షణమే అమలులోకి వస్తుందని పేర్కొన్నారు. వీరిద్దరూ ఆయా పదవుల్లో మూడేళ్ల పాటు కొనసాగనున్నారు. కోఠి మహిళా యూనివర్సిటీ ఇంఛార్జి వీసీగా ధనావత్ సూర్య, బాసర ట్రిపుల్ ఐటీ ఇంఛార్జి వీసీగా ప్రొఫెసర్ గోవర్ధన్‌ను నియమించారు.

## శంకర్ విలాస్ ఆర్వోబీకి అధికారిక ఆమోదం

- ఏపీ ప్రిన్సిపల్ సెక్రటరీకి కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ
- సేతు బంధన్ పథకం కింద మంజూరు చేస్తున్నట్టుగా ప్రకటన

**గుంటూరు, మహానాడు:** ఇక్కడి శంకర్ విలాస్ వంతెన నాలుగు లైన్ల విస్తరణ - ఆర్.ఓ.బి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సి ఆర్ ఐ ఎఫ్ పథకం కింద సేతు బంధన్ పథకం ద్వారా గుంటూరు - నల్లపాడు రైల్వే సెక్షన్ పరిధిలోని శంకర్ విలాస్ ఆర్వోబి నిర్మాణానికి రూ. 98 కోట్లను మంజూరు చేస్తున్నట్టుగా ఆదేశాలను బుధవారం జారీ చేసింది. ఏపీ రోడ్, ట్రాన్స్ పోర్ట్ అండ్ బిల్డింగ్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండేకు కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి సందీప్ కుమార్ సింగ్ ఈ ఆదేశాలు జారీ చేశారు. దీంతో గుంటూరు పార్లమెంటు పరిధిలోని ప్రజల్లో ఆనందోత్సాహాలు మిన్నంటు తున్నాయి.



మరో 3 - 4 రోజుల్లో వెలువడుతుందనుకున్న జీ.వో ముందుగానే రావడంతో గుంటూరు ప్రజలు ఆనందిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం తన అధికారికంగా ప్రకటనను విడుదల చేయడంపై గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ధన్యవాదాలు తెలిపారు. గుంటూరు, అమరావతి అభివృద్ధి కోసం పాటుపడే కూటమి ప్రభుత్వానికి మాత్రమే ఈ తరహా విజయాలు సాధ్యమని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో ఏపీ అభివృద్ధి పరుగులు పెడుతుందని అన్నారు.

పార్లమెంట్ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని ఈ సందర్భంగా ప్రజలకు ఆయన భరోసా ఇచ్చారు.

## డయేరియా మరణాలపై ముఖ్యమంత్రి విచారం

**అమరావతి, మహానాడు:**

విజయనగరం జిల్లా, గుర్ల గ్రామంలో డయేరియాతో రెండు రోజుల్లో ఐదుగురు మృతి చెందిన ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై తన కార్యాలయ అధికారులతో మాట్లాడి సీఎం... వివరాలు తెలుసుకున్నారు. మంగళవారం ఒక్కరోజే నలుగురు మృతి చెందారన్న సమాచారం నేపథ్యంలో ప్రస్తుత పరిస్థితిపై ఆరా తీశారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో బాధితుల పరిస్థితి, వారికి అందుతున్న చికిత్స, గ్రామంలో చేపట్టిన పారిశుధ్య కార్యక్రమాలను అధికారుల ద్వారా సీఎం తెలుసుకున్నారు.

### భారీ వర్షాలపై సీఎం సమీక్ష

రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. నిన్నటి నుంచి నెల్లూరు సహా పలు జిల్లాల్లో కురుస్తున్న భారీ వర్షాలపై అధికారులతో సమీక్షించారు. కొన్ని ప్రాంతాల్లో 20 సెంటీమీటర్లకు పైగా వర్షం పడడం, ఆకస్మిక వరదలు వచ్చే అవకాశం ఉందన్న సమాచారం నేపథ్యంలో యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సీఎం ఆదేశించారు. వర్ష ప్రభావిత జిల్లాల్లోని పరిస్థితులను ఎప్పటికప్పుడు తనకు నివేదించాలని సీఎంవో అధికారులకు సూచించారు.

### అన్నమయ్య జిల్లాలో ఆలయ ధ్వంసంపై చర్యలకు ఆదేశం

అన్నమయ్య జిల్లా కదిరినాథునికోటలోని అటవీ ప్రాంతంలో అభయాంజనేయస్వామి ఆలయంపై దాడిని ముఖ్యమంత్రి చంద్రబాబు ఖండించారు. దుండగుల దాడిలో ఆలయానికి నష్టం జరిగిందని, దీనిపై సమగ్ర విచారణ జరిపి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు.

## సామాజిక అవధులు దాటి సమాజంలో అందర్నీ ఒకటి చేసేది క్రీడలే

- 16వ ఈశా ఫౌండేషన్ గ్రామోత్సవం పోస్టర్ ఆవిష్కరించిన రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**అమరావతి,మహానాడు:**

6వ ఈశా ఫౌండేషన్ గ్రామోత్సవం వేడుకలకు సంబంధించిన గోడ పత్రికను సచివాలయంలోని రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి కార్యాలయం లో మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఆవిష్కరించారు. ఈశా ఫౌండేషన్ వారు గ్రామోత్సవం అనే ప్రత్యేకమైన క్రీడా వేడుకను నిర్వహించడం పట్ల మంత్రి హర్షం వ్యక్తం చేశారు.

ఆటలు ఆడడం ఆరోగ్యాన్ని పెంపొందిస్తుందని, వ్యసనాలు, అనారోగ్యకరమైన జీవనశైలి నుండి ప్రజలను బయటకు తీసుకురావడానికి సహాయపడుతుందని, కలిసి ఆటలు ఆడేప్పుడు అందరూ తమ గుర్తింపులను వదిలి ఆటలో లీనమవుతారని, సామాజిక అవధులను దాటి అందరినీ ఒక్కటి చేసి సమాజంలో సామరస్యాన్ని , ఆరోగ్యకరమైన పోటీస్ఫూర్తిని పెంపొందిస్తుందని, ఆటగాళ్ళలో ఆత్మగౌరవాన్ని ఆత్మవిశ్వాసం కలిస్తుందని మంత్రి పేర్కొన్నారు.

అనంతరం ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ.. గ్రామోత్సవం అంటే"గ్రామం యొక్క పండగ" అని అర్థమని, మన దేశ జనాభాలో 75% గ్రామాలే! గ్రామీణ ప్రజల ఆరోగ్యం, సంక్షేమం మరియు సమృద్ధి లక్ష్యంగా ఈశా రూపొందించిన కార్యక్రమం ఇదని.. 2004లో తమిళనాడులో ప్రారంభించిన ఈ కార్యక్రమంలో ఇప్పటివరకు 30,000 గ్రామాలలో వాలీబాల్, త్రోబాల్ కబడ్డీ ఆటలలో 1,59,000 మందిపైగా ఆటగాళ్ళు, 13,350కిపైగా జట్లు, 28,350 మందికిపైగా గ్రామీణ మహిళలు ముఖ్యంగా గృహిణులు పాల్గొన్నారని పేర్కొన్నారు.



ఇందులో రిజిస్ట్రేష్టేన్ పూర్తిగా ఉచితం. ప్రవేశం కూడా ఉచితం. పోటీలను చూడడానికి వచ్చిన వారికి కూడా సరదా ఆటలు నిర్వహించబడతాయని, ప్రతి ఒక్కరినీ ఏదోఒక రకమైన ఆటలో పాల్గొనమని ప్రోత్సహించడం ద్వా రా గ్రామీణ ఆటల వినోదాన్ని తిరిగి తీసుకు రావడానికి అంతరించిపోతున్న సంప్రదాయ కళలను పునరుద్ధరించడానికి, గ్రామం మొతాన్ని ఒకచోటికిచేర్చి వేడుకగా, ఉత్సా హాన్ని తీసుకువస్తుంది.

రిజిస్టర్ చేసుకోడానికి: 8300030999 లేదా isha.co/gramotsavam సందర్శించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన వ్యవహారాలు ముఖ్యకార్యదర్శి వినయ్ చంద్, ఈశా ఫౌండేషన్ వాలంటీర్లు రాఘవ్ ముఖుంద్, రాధిక జీవి, భరత్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాల పరిస్థితులపై ఆర్టీజీఎస్‌లో నిరంతర పర్యవేక్షణ

- ప్రభావిత జిల్లాల్లో 4845 సర్వైలెన్స్ కెమెరాలతో సమీక్ష
- ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఆర్టీజీఎస్ సీఈఓ కె. దినేష్ కుమార్

**అమరావతి,మహానాడు:**

రాష్ట్రంలో కురుస్తున్న వర్షాల పరిస్థితులపై ఆర్టీజీఎస్‌లో నిరంతర పర్యవేక్షణ చేస్తున్నారు. ఆర్టీజీఎస్ సీఈఓ కె.దినేష్ కుమార్ ఆర్టీజీఎస్‌లో చేపట్టిన ఏర్పాట్లను పర్యవేక్షించారు. వర్షాలు అధికంగా కురిసే సూచనలున్నట్లు గుర్తించిన జిల్లాలో మొత్తం 4,845 సర్వైలెన్సు కెమెరాలను ఏర్పాటు చేశారు. వీటి ద్వారా అక్కడ పరిస్థితిని ఆర్టీజీఎస్ నుంచి ప్రత్యక్షంగా సమీక్షిస్తున్న తీరును పరిశీలించారు.

భారీ వర్షాలు కురిసే అవకాశముందని భావిస్తున్న నెల్లూరు, ప్రకాశం, తిరుపతి, చిత్తూరు, కడప జిల్లాల్లో క్షేత్రస్థాయిలో పరిస్థతిని ఆర్టీజీఎస్ సిబ్బంది తెలుసుకుంటున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్టీజీఎస్ సీఈఓ దినేష్ కుమార్ మాట్లాడుతూ వర్షాల వల్ల ఎక్కడ ఎలాంటి సమస్యలు ఉత్పన్నమైనా సిబ్బంది వాటిని తక్షణం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లేలా చూడాలని ఆదేశించారు.

వర్ష బాధితులకు ఎక్కడ ఎలాంటి సమస్యలు తలెత్తినా వాటిని తక్షణం పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. గంట గంటలకు వాతావరణం, వర్షాల పరిస్థితులపై ఆర్టీజీఎస్ నివేదికలు రూపొందించాలన్నారు. వర్షాలు



తగ్గిపోయి పరిస్థితులు మళ్లీ మామూలు స్థితికి వచ్చేంత వరకు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ప్రధానంగా వాయిగుండం తీరం దాటే సమయంలో తీర ప్రాంతాల్లో వర్షాలు అధికంగా ఉంటాయని, తీర ప్రాంతాల్లో నెలకొన్న పరిస్థితులపై ప్రత్యేక పర్యవేక్షణ పెట్టాలన్నారు. పెన్నా నదుల్లో నీటి ప్రవాహం వరద నీరు ఎంత మేర వస్తుంది తదరి అంశాలన్నీ రియల్ టైమ్‌లో పరిశీలిస్తూ ఎప్పటికప్పుడు నివేదికలు ఉన్నతాధికారులకు పంపాలని ఆదేశించారు.

## చదువుకోండి... ఆర్థిక సమస్య అడ్డొస్తే అండగా ఉంటా...

- ఇద్దరికి రూ.75 వేల సాయం
- విద్యార్థులకు ఎమ్మెల్యే 'యరపతినేని' భరోసా

**గురజాల, మహానాడు:** పల్నాడు జిల్లా, గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు మరొకసారి తన గొప్పతనాన్ని చాటుకున్నారు. నియోజకవర్గ అభివృద్ధి తో పాటు ప్రజలకు ఏ సమస్య వచ్చినా అండగా నిలుస్తున్నారు. దాచేపల్లి మండలం శ్రీనగర్ గ్రామానికి చెందిన పందిటి సుమంత్ కుమార్ నీట్ లో జాతీయ స్థాయి అర్హత సాధించి ఆర్థిక ఇబ్బందులతో ఉన్నారని తెలుసుకొని వారికి చదువు నిమిత్తం రూ. 50,000 అందజేశారు. అంతేకాకుండా ఐదు సంవత్సరాలకు 2,50,000 రూపాయలు ఇస్తానని భరోసా ఇచ్చారు. అదే గ్రామానికి చెందిన ఇంటర్ 2వ సంవత్సరం చదువుతున్న విద్యార్థి చెరుకుపల్లి నవదీప్ కు రూ. 25,000 ఆర్థిక



సహాయం చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో యువకులు మంచి చదువు చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. ఎవరు అధైర్య పడవద్దని అర్హత ఉన్నా ఆర్థిక సమస్యలు చుట్టుముడితే అండగా ఉంటానని ఎమ్మెల్యే యరపతినేని భరోసానిచ్చారు.



గుడివాడ: నందివాడ మండలంలో పల్లె పండగలో పాల్గొన్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము




విద్యుత్ నియంత్రణ భవన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కరెంట్ కోతలు.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పాల్గొంటున్న ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ బిల్డింగ్ ఓపెనింగ్ కార్యక్రమాల్లో మూడుసార్లు పవర్ కట్

## రేవంత్ రెడ్డి పిచ్చి లేసినోడిలా మాట్లాడుతుండు

- మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య

**హైదరాబాద్:** సీఎం రేవంత్ రెడ్డి పిచ్చి లేసినోడిలా మాట్లాడుతుండు. దిల్‌సుఖ్‌నగర్‌లో విమానాలు కొనడానికి దొరుకుతున్నాయని అంటాడు. హైదరాబాద్‌కు మూడు దిక్కుల సముద్రం ఉందని అంటున్నాడు. తెలంగాణలో పాలన పిచ్చోడు చేతిలో రాయిల ఉంది.

## బీఆర్ఎస్ పార్టీని చూసైనా రేవంత్ బుద్ధి తెచ్చుకోవాలి

- బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్

**హైదరాబాద్,మహానాడు:**



ఇప్పటికే ఒక్కొక నియోజకవర్గానికి 4,5 గురుకులాలు ఉన్నాయి. ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు తీసుకొచ్చి రేవంత్ కొత్తగా చేసేదేమీ లేదు. కొత్తవి పెట్టడం మాట పక్కన పెడితే ఉన్న స్కూళ్లను మూసేయకుండా ఉంటే చాలు. ఉన్న స్కూళ్లకు కొత్త భవనాలు ఇవ్వండి. ముందు ఉన్న గురుకులాలకు సరిపోయే స్టాఫ్, టీచర్లు, వార్డెన్లను, వసతులు ఇవ్వాలి.. మెడికల్ ఫెసిలిటీస్ ప్రొవైడ్ చేయండి. ప్రతి ఏటా దాదాపు రూ.20 వేల కోట్లు మౌలిక వసతుల కోసం ఖర్చు చేస్తారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా మంజూరు చేయలేదు

## విరాళాలు

**ఉండవల్లి, మహానాడు:** వరద బాధితులను ఆదుకునేందుకు ఉండవల్లిలోని నివాసంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ను బుధవారం కలిసి పలువురు విరాళాలు అందజేశారు. మంగళగిరికి చెందిన కేజే సిస్టమ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ మోహన్ వర్ధినేని రూ.10 లక్షలు, జీడి నెల్లూరుకు చెందిన శ్రీ భానోదయ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ యాజమాన్యం రూ.లక్ష, చిత్తూరుకు చెందిన జే.శేఖర్ రూ.5 వేల విరాళం అందజేశారు. కష్టాల్లో ఉన్నవారిని ఆదుకునేందుకు ముందుకు వచ్చిన దాతలకు మంత్రి లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు.



## అమరేంద్రపై బదిలీ వేటు!

**అమరావతి, మహానాడు:** రాష్ట్ర పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ డాక్టర్ అమరేంద్ర కుమార్ పై బదిలీ వేటు పడింది. వైసీపీ ప్రభుత్వానికి అంటకాగారన్న అభియోగాలు ఉండడంతో కూటమి ప్రభుత్వం బదిలీ చేసింది. వైసీపీ హయాంలో కడప పశుసంవర్ధక శాఖలో డిప్యూటీ డైరెక్టర్ గా పనిచేస్తున్న దళిత డాక్టర్ అచ్చెన్న హత్యకు సంబంధించిన విషయంలో అమరేంద్ర కుమార్ పాత్ర ఉన్నట్టు అప్పట్లో సంచలన వార్తలు వెలువడ్డాయి. మీట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ గా అమరేంద్ర కుమార్ ను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. మీట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ గా ఉన్న దామోదర్ నాయుడును రాష్ట్ర పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ గా నియమిస్తూ ఉత్తర్వులు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.



గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అభివృధికి కోసం నిధులు కేటాయించాలని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ను ఎమ్మెల్యే గళ్ళా మాధవి కోరారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో మంత్రి పయ్యావుల కేశవ్ తో ఎమ్మెల్యే భేటి అయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పలు సమస్యలు, చేపట్లాల్సిన పనులను ఆమె వివరించారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ గురువారం 17, అక్టోబర్ 2024 ‖



## బోరుగడ్డ అనిల్ అరెస్ట్?

**గుంటూరు,మహానాడు:** జగన్ వీరాభిమాని.. జగన్ ఆదేశిస్తే గంటలో ఎవరినైనా లేపేస్తానని పేలిన క్రైస్తవనేత బోరుగడ్డ అనిల్‌ను, నల్లపాడు పోలీసులు అరెస్ట్ చేసినట్లు తెలుస్తోంది. అనిల్‌ను పోలీసులు ఓ రహస్య ప్రాంతంలో విచారిస్తున్నట్లు సమాచారం. జగన్ సీఎంగా ఉన్న సమయంలో బోరుగడ్డ అనిల్ నాటి విపక్షనేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్‌ను దుర్భాషలాడారు. హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో తిరుమల తిరుపతి దేవస్థానం ప్రధాన అర్చకుడు రమణదీక్షితులు నిర్వహిం





చిన ప్రెస్‌మీట్‌లో, అనిల్ ఆయన పక్కనే ఉండటం వివాదానికి దారితీసిన విషయం తెలిసిందే. కాగా గుంటూరులో అనిల్‌పై కేసులు నమోదయ్యాయి. వైసీపీ ఓడిపోయిన తర్వాత అనిల్ పరారయ్యారు.

## ప్రతీ గ్రామాన్ని అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు

**వల్లూరు, మహానాడు:** గ్రామాలను అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని శాసన సభ్యుడు వేగుళ్ళ జోగేశ్వరరావు పేర్కొన్నారు. కపిలేశ్వరపురం మండలంలో కోరుమిల్లి, కపిలేశ్వరపురం, అచ్యుతాపురం, వల్లూరు గ్రామాలలో పల్లె పండగ వారోత్సవాలలో భాగంగా పలు అభివృద్ధి పనులకు మండపేట నియోజకవర్గ జనసేనపార్టీ ఇన్ ఛార్జ్ వేగుళ్ళ లీలాకృష్ణ తో కలిసి ఎమ్మెల్యే వేగుళ్ళ భూమిపూజ చేశారు. తొలుత కోరుమిల్లి గ్రామంలో రూ. 60 లక్షలతో సి.సి రోడ్లు, డ్రైన్లు నిర్మాణానికి అలాగే కపిలేశ్వరపురం గ్రామంలో 44 లక్షలు, అచ్యుతాపురం గ్రామంలో 33 లక్షలు, వల్లూరు గ్రామంలో 12 లక్షలు రూపాయలతో సి.సి రోడ్లు, డ్రైన్లు నిర్మాణం నకు భూమిపూజ నిర్వహించారు.



అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో ఎక్కడా ఇటువంటి అభివృద్ధి జరగలేదని పేర్కొన్నారు. వేల కోట్లు అప్పులు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డిది అయితే గ్రామాభివృద్ధి కోసం నిధులు మంజూరు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కి దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో కపిలేశ్వరపురం మండల కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితర్లు పాల్గొన్నారు.

## జె బ్రాండ్లు పోయి.. రియల్ బ్రాండ్లు వచ్చె!

- మద్యం ధరల వివరాలు.. ఏ బ్రాండ్ ఏ ధర అంటే..

(రమణ)

అమరావతి: ఎన్నికల ప్రచారంలో మాట ఇచ్చినట్లుగానే కూటమి సర్కార్ పాత మద్యం పాలసీని రద్దు చేసి, కొత్త మద్యం విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చింది. ఈ షాపులు దక్కించుకునేందుకు ఓ రేంజ్‌లో అప్లికేషన్స్ వచ్చాయి.

లాటరీ ద్వారా షాపుల కేటాయింపు కూడా జరిగింది. బుధవారం నుంచి కొత్త షాపులు ఓపెన్ అయ్యాయి. ప్రతి మద్యం దుకాణంలోనూ ప్రీమియం బ్యాండ్స్ అందుబాటులోకి వచ్చాయి. ఏపీలో కొత్త మద్యం ధరలపై తాజాగా స్పష్టత వచ్చింది.

రాష్ట్రంలో నూతన మద్యం పాలసీ అమలు ప్రారంభమైంది. నూతన పాలసీలో భాగంగా క్వార్టర్ రూ.99 ధరతో మద్యం అందుబాటులోకి తెస్తోంది. ఈ నూతన పాలసీని వారం రోజుల్లో అమలులోకి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. రూ.99కే క్వార్టర్ బాటిల్ సరఫరా చేసేందుకు కంపెనీలు ముందుకొచ్చాయి. తొలుత 2 లక్షల కేసులు తీసుకోబోతున్నారు. అనంతరం మందుబాబుల స్పందన చూసి తర్వాత స్టాక్‌కు ఆర్డర్ పెట్టబోతున్నారు

### ఏ బ్రాండ్ ఏ ధర?



రాయల్ ఛాలెంజర్స్ విస్కీ క్వార్టర్ రూ.230, 8 PM విస్కీ క్వార్టర్ రూ.230, ఆఫీసర్స్ ఛాయిస్ విస్కీ క్వార్టర్ రూ.150, Mc Dowwels No1 విస్కీ క్వార్టర్ క్వార్టర్ రూ.180, హార్సెస్ సెలెక్టెడ్ విస్కీ 180 ఎం.ఎల్ రూ. 130 ఉంది. ఇదే బ్రాండ్ 750 ఎం.ఎల్ రూ. 750 గా రేటు నిర్ణయించారు. నేవీ బ్లూ క్లాసిక్ విస్కీ ధర.. 180 ఎం.ఎల్ రూ. 150, ఓల్డ్ టైమర్ బ్లూ క్లాసిక్ విస్కీ రేటు రూ. 750 ఎం.ఎల్ రూ. 490 ఉంది. బ్రాండ్‌ను బట్టి రేట్స్ ఉన్నాయి..

బ్రాందీ విషయానికి వస్తే.. మాన్షన్ హౌస్ క్వార్టర్ రూ.240, కైరోన్ రేర్ బ్రాందీ 180 ఎం.ఎల్ ధర రూ.. 300గా ఉంది. నెపోలియన్ సెయింట్ బ్రాండ్ విస్కీ ధర 750 ఎం.ఎల్.. రూ.1180గా నిర్ణయించారు. ఇక వోడ్కా మ్యాజిక్ మూమెంట్స్ క్వార్టర్ రూ.230, ఓల్డ్ మంక్ రమ్ము క్వార్టర్ రూ. 230 గా నిర్ణయించారు.

బీర్ల విషయానికి వస్తే.. కింగ్ ఫిషర్ Splendid స్ట్రాంగ్ బీర్ రూ. 200, కింగ్ ఫిషర్ స్ట్రోమ్ రీగల్ స్ట్రాంగ్ బీర్ రూ.220.. ఇలా మద్యం ధరలు ఉన్నాయి. రమ్ సెక్షన్ విషయానికొస్తే.. ఓల్డ్ మంక్ స్పెషల్ XXX రేర్ రమ్ 180 ఎం.ఎల్ ధర.. రూ. 230గా నిర్ణయించారు. వైన్ సెగ్మెంట్స్ లో ఫ్రాతెల్లి షిరాజ్ 180 ఎం.ఎల్.. రూ. 410గా ఉంది.

## జగన్ ‘కంచె’కు రూ.13 కోట్లు!

- ఆ సొమ్మంతా ప్రజలదే...
- అవినీతి నోట్లను కక్కించే రోజు దగ్గరలోనే ఉంది
- గత ఐదేళ్లలో దోచేసింది రూ. వేల కోట్లు
- ‘సాక్షి’కి ధారపోసింది రూ. వందల కోట్లు
- ఎగ్ పఫ్‌లు, తాగిన నిమ్మకాయ నీళ్లన్నీ కక్కిస్తా...
- మంత్రి నారా లోకేష్ నిప్పులు
- హాట్‌టాపిక్‌గా మారిన ‘ఎక్స్’లోని హెచ్చరిక

**విజయవాడ, మహానాడు:** మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డితో అవినీతి సొమ్మంతా కక్కించే రోజు దగ్గర్లోనే ఉందంటూ విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ ‘ఎక్స్’ వేదికగా చేసిన హెచ్చరిక చర్చనీయాంశమైంది. జగన్ గత ఐదేళ్లలో దోచేసిన వేల కోట్లు, సాక్షి మీడియాకి ధారపోసిన వందల కోట్లు, కోట్లాది రూపాయలు వెచ్చించి తిన్న ఎగ్ పఫ్‌లు,



తాగిన నిమ్మకాయ నీళ్లన్నీ కక్కిస్తామని ఆయన హెచ్చరించారు. తాడేపల్లి కంచె ఎత్తు ఇంకా పెంచే సమయం ఆసన్నమైందని ఎద్దేవా చేశారు.

ఐదేళ్లూ జనం సొమ్ము మేసి తాడేపల్లి ప్యాలెస్‌లో గుట్టలుగా నోట్ల కట్టలు జగన్ పోగేసుకున్నారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. చివరికి ఇంటి చుట్టూ కంచె వేసేందుకు కూడా ప్రజల సొమ్ము 13 కోట్లు ఖర్చు చేసిన జగన్, మళ్లీ సత్య హరిశ్చంద్రుడిలా నీతి కబుర్లు, ఫేక్ ట్వీట్లు చేస్తుంటారని మండిపడ్డారు.

### మంగళగిరిలో కొనసాగుతున్న

## ఉచిత నేత్ర వైద్య శిబిరం

- ఈ నెల 18 నుంచి 22 వరకు ఉచితంగా శస్త్రచికిత్సలు
- 20 వరకు కంటిపొర పరీక్షలు
- సుమారు రూ. 25 వేల విలువ గల ఆపరేషన్లు ఉచితంగానే..
- నిర్వాహకులు విజయ్ కుమార్, బాలకృష్ణ వెల్లడి

**మంగళగిరి, మహానాడు:** శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవస్థానం ఆవరణలో ఎన్నారైలు కొట్టి వాయునందనరావు, రామానుజరావు, రామ్‌ల ఆధ్వర్యంలో అమెరికన్ ప్రోగ్రెసివ్ తెలుగు అసోసియేషన్, చెన్నై శంకర నేత్రాలయ కంటి వైద్యశాల సహకారంతో మంగళగిరికి చెందిన దివంగత రాఘవరపు వసుంధర జ్ఞాపకార్థం ఈనెల 14న ప్రారంభమైన ఉచిత మెగా నేత్ర వైద్య శిబిరం కొనసాగుతోంది. ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. 20వ తేదీ వరకు కంటిపొర పరీక్షలు నిర్వహిస్తారు. 18 నుండి 22 వరకు ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహిస్తారు. లెన్స్‌తో కలిపి సుమారు 25 వేల రూపాయలు అయ్యే ఆపరేషన్లు ఉచితంగా చేయనున్నట్టు నిర్వాహకులు తెలిపారు.

వైద్య శిబిరాన్ని బుధవారం స్థానిక గణపతి





నగర్లోని ఇందిరానగర్ యూపీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.అనూష, ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ మహిళా అధ్యక్షురాలు గాదంశెట్టి సుజాత, ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి మాజేటి సూర్య వేణుగోపాలకృష్ణ శ్రేష్టి, టీడీపీ నాయకులు గోవాడ దుర్గారావు, అన్నం నాగబాబు, తిరుమలశెట్టి హనుమంతరావు సందర్శించారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనూష చేతుల మీదగా రోగులకు మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రాఘవరపు విజయ్ కుమార్, పారేపల్లి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### మీ బిడ్డ మీబిడ్డ అంటూనే

## ప్రజల బుడ్డ ముంచావ్

- జగన్‌పై మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి వ్యంగ్యాస్త్రాలు

**అమరావతి,మహానాడు:** దుర్యోధనుడికి లోకంలో మంచి కనపడదు. ధర్మరాజుకు చెడు కనిపించదు. ఈ రోజు ఏపీలో పరిస్థితి కూడా అలాగే ఉంది. ఐదేళ్లూ మద్యం డిస్టలరీలను చేతిలో పెట్టుకుని వేల కోట్లు సంపాదించుకున్న వ్యక్తి జగన్మోహన్ రెడ్డి. మా నాయకుడు చంద్రబాబు నాయుడి కేమో అది చేతగాకపోయే.

అందుకే కదా లాటరీ పెట్టి పారదర్శకంగా షాపులు కేటాయించి నిన్నటికి రాష్ట్ర ఖజానాకు సుమారు రూ.5 వేలకు కోట్లకు ఆదాయం తెచ్చారు జగనన్నా...మీరేమో మీ జే గ్యాంగ్ బ్రాండ్లను బలవంతంగా జనంపై రుద్దారు. మీ చెత్త బ్రాండ్లతో దేశంలోనే ఏపీ నవ్వులపాలైంది. సీబీఎన్ గారేమో ఎంఎన్సీ కంపెనీలను మార్కెట్ లోకి తెస్తున్నారు. కిల్లీ కొట్టులోనే డిజిటల్ పేమెంట్ జరుగుతున్న ఈ రోజుల్లో కరెన్సీ నోట్లతోనూ కొనాలనే షరతు పెట్టి ఏపీని క్యాష్ ఆంధ్రప్రదేశ్ గా మార్చావ్.

48 సీసాలుండే క్రేటుకు రూ.250 నుంచి రూ.350 కమీషన్ తీసుకుని నెలకు 250 కోట్లకు



పైగా కంటైనర్లలో లోటస్ పాండ్ అండ్ యల్లహంక ప్యాలెస్‌కు తరలించావ్.. పాపం ఢిల్లీలో ఆ కేజ్రీవాల్, సిసోడియా తదితరులంతా అమాయకులు.. రూ.100 కోట్ల ఆరోపణలకే నెలల తరబడి జైళ్లలో ఉన్నారు.

మీరేమో ప్రతి నెలా వందల కోట్ల స్కామ్ చేసినా దర్జాగా బయటున్నారు. మొత్తం మీద మీ బిడ్డ మీబిడ్డ అంటూనే ప్రజల బుడ్డ ముంచావ్..కల్తీ మద్యంతో కొన్ని వేల ప్రాణాలు బలితీసుకున్నమీరు మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్టుంది. నీచ రాజకీయాలు ఇకనైనా ఆపు జగనన్నా..

## పోలీసులు నాలుగో సింహంగా వ్యవహరించాలి

- ఆలోచింపచేసిన ‘మహానాడు’ వార్తా కథనం
- ఇకనైనా సినిమాల్లో సాయికుమార్‌లా పనిచేయండి
- తిక్క శంకరయ్య వేషాలు వేస్తున్న విజయ్ పాల్
- అపరిచితుడులో విక్రమ్, గజినీలో సూర్యలా అన్ని మర్చిపోయినట్లు నటిస్తున్న రిటైర్డ్ పోలీసు అధికారి
- లాకప్ చిత్రహింసల కేసులో ఉన్నతాధికారులను కూడా వెంటనే పిలిచి విచారించాలి
- ఇచ్చిన మాట ప్రకారం మూడు నెలల్లో నూతన మద్యం విధానం అమలు
- రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- ఉండి శాసనసభ్యులు రఘురామకృష్ణం రాజు

**ఉండి,మహానాడు:** లాకప్ చిత్రహింసల కేసులో విచారణ ఎదుర్కొంటున్న రిటైర్డ్ పోలీస్ అధికారి విజయ్ పాల్ తనకు మతిమరుపు ఉన్నట్లుగా నటిస్తున్నట్లు తెలుస్తోందని ఉండి శాసనసభ్యులు రఘురామ కృష్ణంరాజు తెలిపారు. అపరిచితుడు సినిమాలో విక్రమ్, గజినీ సినిమాలో సూర్య లాగా రకరకాల షేడ్స్ ప్రదర్శిస్తున్నట్టు ప్రముఖ దినపత్రిక కథనాల ద్వారా స్పష్టం అవుతోంది.

విచారణ సమయంలో తిక్క వేషాలు వేస్తున్న విజయ్ పాల్ వ్యవహారశైలిని తక్షణమే సుప్రీంకోర్టుకు నివేదించాలని ఆయన కోరారు. విజయ్ పాల్‌ను పోలీస్ విచారణకు సహకరించాలని సుప్రీంకోర్టు ఆదేశించిందని గుర్తు చేశారు. పోలీస్ విచారణకు సహకరించని విజయ్ పాల్ ను తక్షణమే అరెస్ట్ చేయాలన్నారు. విజయ్ పాల్‌ను విచారించే సమయంలో పోలీసులు వీడియో చిత్రీకరించి ఉంటారని, ఆ వీడియో సాక్ష్యాన్ని సుప్రీంకోర్టుకు నివేదించాలన్నారు. వీడియో సాక్ష్యం ఆధారంగా సుప్రీంకోర్టు విజయ్ పాల్ ను అరెస్టు చేయమని ఆదేశించే అవకాశాలు లేకపోలేదన్నారు.

పోలీసు విచారణ సమయంలో విజయ్ పాల్ అన్ని మర్చిపోయినట్లుగా యాక్టింగ్ చేస్తున్నాడని రఘురామకృష్ణం రాజు అన్నారు. తిక్క శంకరయ్య సినిమాలో ఎన్టీ రామారావులా, పవిత్రబంధం సినిమాలో అక్కినేని నాగేశ్వరరావులా నటిస్తున్నట్లుగా తెలుస్తోందన్నారు. అభినవ శిశుపాలుడైన విజయ్ పాల్, తనని నువ్వేలా ప్రశ్నిస్తావంటూ విచారణ అధికారిని నిలదీయడం విడ్డూరంగా ఉందన్నారు.

విజయ్‌పాల్ రిటైర్డ్ పోలీస్ మాత్రమేనని, అతనికి అతడు ఏమని అనుకుంటున్నాడని రఘురామకృష్ణంరాజు ప్రశ్నించారు. రిటైర్డ్ పోలీస్ అధికారి అంటే ఒక సాధారణ వ్యక్తేనని గుర్తు చేశారు. రిటైర్డ్ ఉద్యోగికి స్థాయి అంటూ ఏమి ఉండదని, అతను ఒక సాధారణ పౌరుడేనని పేర్కొన్నారు. డీజీ స్థాయి అధికారి తప్పు చేసిన, విచారణ అధికారిగా ఎవరినైనా పోలీసు శాఖ నియమించవచ్చునని తెలిపారు. నువ్వు నాకంటే ఉన్నత స్థాయి ఉద్యోగి వైతేనే విచారణకు సహకరిస్తానని విజయ్ పాల్ పేర్కొనడం జ్ఞానహీనుడి లక్షణమని విమర్శించారు.

అలా అంటే... పీవీ సునీల్ కుమార్, సీతారామాంజనేయులు 1992 ,1993 ఐపీఎస్ బ్యాచ్ కు చెందిన అధికారులని, వారిద్దరినీ విచారించాలంటే 1991 ఐపీఎస్ బ్యాచ్ కు చెందిన అధికారులే విచారించాలన్నారు. 1991 ఐపీఎస్ బ్యాచ్ కు చెందిన అధికారులు రాష్ట్రంలో ఇద్దరే ఉన్నారని చెప్పారు. డిజిపి ద్వారకా తిరుమలరావు, హరీష్ గుప్తాలు మాత్రమే ఉన్నారని తెలిపారు. విజయ్ పాల్ బాటలో వారు కూడా మాట్లాడొచ్చా...మాట్లాడితే వీరిని ఎవరు విచారించాలని ప్రశ్నించారు. ఎవరు వీరిని ఇన్వెస్టిగేట్ చేస్తారని నిలదీశారు. ఇప్పటికైనా విజయ్ పాల్ పిచ్చిపిచ్చి మాటలను కట్టిపెట్టాలన్నారు.

విజయ్‌పాల్‌ను విచారించే సమయంలో వీడియో రికార్డింగ్ చేసి ఉంటారని, ఆ వీడియో సాక్షాలను సుప్రీం కోర్టుకు నివేదించాలన్నారు. పోలీస్ విచారణకు సహకరించాలని విజయ్ పాల్‌ను సుప్రీం కోర్ట్ ఆదేశించిందని గుర్తు చేశారు. పోలీసు విచారణకు సహకరించని విజయ్ పాల్‌ను వెంటనే అరెస్టు చేయాలన్నారు. లేకపోతే విచారణకు సహకరించడం లేదని గతం మర్చి పోయినట్లుగా పిచ్చి పిచ్చి వేషాలు వేస్తున్నాడని వీడియో సాక్షాధారాన్ని సుప్రీంకోర్టుకు నివేదిస్తే, న్యాయస్థానం, పోలీసులను ఏమైనా చేసుకోమ్మని ఆదేశించే అవకాశాలు ఉన్నాయన్నది నా ఉద్దేశం అని రఘురామ కృష్ణంరాజు తెలిపారు. విజయ్ పాల్ వెనుక ఎవరు ఉన్నారనేది గత రెండురోజులుగా ఈ కేసులో A1 నిందితుడిగా ఉన్న అధికారి ట్వీట్లను పరిశీలిస్తే అసలు విషయం అర్థమవు తుందని రఘురామకృష్ణం రాజు తెలిపారు. నువ్వేమీ మాట్లాడవద్దు...గమ్మున కూర్చోమని



విజయ్‌పాల్‌కు చెప్పి నట్లుగా ఉందన్నారు. తనకు వ్యతిరేకంగా ఎటువంటి స్టేట్మెంట్ ఇవ్వకపోతే, ఎవరు తనని ఏమి చేయలేరన్న భావనలో A1 నిందితుడు ఉన్నట్లుగా అర్థమవుతోంది. అతడి ఆదేశాలను విజయ్ పాల్ తూచ తప్పకుండా పాటించడం చూస్తుంటే ప్రజలకు నిజాలు అర్థమవుతున్నాయన్నారు. ఇటువంటి తిక్క శంకరయ్యలను ఏలా ట్రీట్ చేయాలో సిన్సియర్ పోలీసు అధికారులకు తెలుస్తుందన్నారు.

### చంద్రబాబు ఇచ్చిన హామీలన్నీ నిలబెట్టుకుంటారు

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నీ నిలబెట్టుకుంటారని రఘురామ కృష్ణంరాజు తెలిపారు. రాష్ట్రంలో నూతన మద్యం విధానాన్ని అమలు చేయడానికి మూడు నెలలు సమయం పట్టినప్పటికీ, చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న నూతన మద్యం విధానం నేటి నుంచి అమలులోకి రానుందన్నారు.

గత ప్రభుత్వ హయాంలో అమలైన మద్యం విధానం గురించి రచ్చబండ కార్యక్రమంలో వందసార్లకు పైగా మాట్లాడి ఉంటానని రఘురామ కృష్ణంరాజు గుర్తు చేశారు. చీఫ్ లిక్కర్ కూడా ఐదు రోజులపాటు నిల్వ ఉంచుతారని, కానీ జే బ్రాండ్స్ అప్పటికప్పుడే బాటిలింగ్ చేసి మద్యపాన ప్రియులకు అందజేసే వారన్నారు. అందులో మత్తెక్కించే కలుషిత పదార్థాల శాతం అధికంగా ఉన్నట్లు పలు నివేదికలలో తేలిందన్నారు.

గత ప్రభుత్వ హయాంలో విక్రయించిన మద్యంపై నేను కూడా కొన్ని పరీక్షలు చేయించి, ఆ నివేదికలను కేంద్ర ప్రభుత్వానికి అందజేశానని తెలిపారు. కేంద్ర ప్రభుత్వానికి నేను చేసిన ఫిర్యాదు, అప్పట్లో పత్రికల్లో పెద్ద చర్చనీయాంశంగా మారిందన్నారు. ఈ అంశంపై అప్పట్లో కొంతమంది అధికారులు స్పందిస్తూ కొంతమంది వ్యక్తులు రాంగ్ రిపోర్టులు ఇచ్చారని వారిపై చర్యలు తీసుకుంటామని నన్ను లక్ష్యంగా చేసుకొని హెచ్చరికలు చేశారు.

సదరు అధికారుల హెచ్చరికలతో రండిరా... ప్రూవ్ చేయండని నేను సవాలు చేయగా వారు తోక ముడిచారని తెలిపారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న నూతన మద్య విధాన నిర్ణయంతో ఈరోజు నుంచి జే బ్రాండ్స్ నుంచి మద్యపాన ప్రియులకు విముక్తి కలిగిందన్నారు. మోతాదుకు మించి మద్యం సేవిస్తే లివర్లు చెడిపోతాయన్న రఘురామ కృష్ణం రాజు, అదే జే బ్రాండ్స్ అయితే తొందరగా లివర్లు చెడిపోతాయన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో మద్యపాన ప్రియులకు పేరున్న బ్రాండ్లను అందుబాటులోకి తీసుకువచ్చారన్నారు. మద్యం ధరలను కూడా గతంతో పోలిస్తే గణనీయంగా తగ్గించారని పేర్కొన్నారు. రాష్ట్రంలో మద్యం దుకాణాలకు దరఖాస్తులు వెల్లు వెత్తాయని తెలిపారు. అంచనాలకు మించి దరఖాస్తులు వచ్చాయన్నారు.

కేవలం దరఖాస్తుల ద్వారానే 1800 కోట్ల రూపాయల ఆదాయం రాష్ట్ర ప్రభుత్వానికి లభించింది. తొలి రెండు రోజులపాటు దరఖాస్తుల ద్వారా ఆదాయం లభించడం లేదని భావించినప్పటికీ, అంచనాలకు మించి ప్రభుత్వ ఖజానాకు ఆదాయం లభించిందన్నారు.

రాష్ట్రంలో మద్యం విక్రయాలకు తొలిరోజు నుంచే డిజిటల్ చెల్లింపులను తప్పనిసరి అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారని రఘు రామకృష్ణంరాజు తెలిపారు. డిజిటల్ చెల్లింపుల ద్వారా దొంగ సరకు నిలిచిపోతాయన్నారు. గత ప్రభుత్వ హయాంలో పెద్ద ఎత్తున దొంగ సరుకు మద్యం దుకాణాలలోకి చేరిందనేది వాస్తవం. గత ప్రభుత్వ హయాంలో మద్యం విక్రయాలను డిజిటల్ విధానంలో చేపట్టాలని కోరగా, మూడు నెలలు.. ఆరు నెలలు అంటూ గత ప్రభుత్వం సాగదీసిందని, చివరి నెలలో అమలు చేసిందన్నారు.

కూటమి ప్రభుత్వం తొలిరోజు నుంచే డిజిటల్ లావాదేవీలను చేపడుతూ తన సిన్సియారిటీని నిరూపించుకుందని తెలిపారు. రాష్ట్రంలోని మద్యం దుకాణాలలో తిరిగి మంచి మంచి మద్యం బ్రాండ్లను పునః ప్రవేశ పెడుతున్నారని తెలిపారు. అలాగే మద్యం ధరలను తగ్గించాలని, మద్యం ధరలు తగ్గాయని మద్యపాన ప్రియులు ఎక్కువ మోతాదులో తాగకుండా, తక్కువ మోతాదులోనే మద్యాన్ని తీసుకోవాలన్నారు.

నూతన మద్యవిధానంలో హైలెట్ అంశం ఏంటంటే, సామాన్య ప్రజలపై భారం వేయకుండా మద్యపాన ప్రియుల పైనే రెండు శాతం సెస్ విధిస్తున్నారని, దీని ద్వారా వచ్చే ఆదాయాన్ని మద్యానికి బానిసైన వారికి డి అడిక్షన్ సెంటర్ల ఏర్పాటు కోసం వినియోగించనున్నారు. శృతి మించి మద్యం సేవించిన వారి ఆరోగ్యంచెడిపోతే వారి వద్ద నుంచి వసూలు చేసిన డబ్బులతోనే వైద్యం చేయించడం వినూత్నమైన ఆలోచన విధానం అని, ఈ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును అభినందించి తీరాల్సిందేనని రఘురామకృష్ణం రాజు అన్నారు.ఇచ్చిన మాట ప్రకారం కాస్త ఆలస్యమైన ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని నూతన మద్యం విధానాన్ని ప్రవేశపెట్టా రన్నారు. శారీరక శ్రమ కోసం మోతాదు స్థాయిలో మద్యం తీసుకోవాలని, అధిక మద్యాన్ని తీసుకోవద్దని రఘురామ కృష్ణంరాజు హితవు పలికారు.



జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ బుధవారం 16, అక్టోబర్ 2024 ‖
ఐటిఐ, పాలిటెక్నిక్ చదివిన ప్రతిఒక్కరికీ ఉద్యోగం
నిద్రపోతున్న నాలుగో సింహం!

### మహానాడులో చక్కటి వార్తా కథనం

అచిర కాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన మహానాడు డిజిటల్ దినపత్రికలో “కనిపించని నాలుగవ సింహం” పేరిట చక్కటి వార్తా కథనాన్ని ప్రచురించారని రఘురామ కృష్ణంరాజు తెలిపారు. ఈ కథనంలో నా కేసులోని నిందితుడు ఎలా తప్పించుకొని తిరుగుతూ, సుప్రీంకోర్టు ద్వారా రక్షణను పొందాడో వివరించారని తెలిపారు. నిందితుల ఆచూకీ పోలీసులు తెలుసుకోవాలంటే, నిజంగా తెలుసుకోలేరా? అని ఆయన ప్రశ్నించారు.

న్యాయవాదుల ద్వారా నిందితులు కోర్టులో లొంగిపోతున్న విషయాన్ని మహానాడు డిజిటల్ మీడియా తన వార్తాకథనంలో ప్రస్తావించడం జరిగిందన్నారు. దయతలిచి వారంతట వారే వచ్చి లొంగిపోతే తప్ప... పోలీసులు ఒక్కరిని కూడా పట్టుకోవడం లేదని, అసలేమైంది ఈ పోలీసులకు అని ఒక అత్యద్భుత కథనాన్ని మహానాడు డిజిటల్ దినపత్రికలో చదివానని రఘురామ కృష్ణంరాజు తెలిపారు.

ఇది నిజం అనిపించింది... పోలీసుల పనితీరు చూసి నవ్వొచ్చిందన్న ఆయన.. ఇకపై పోలీస్ వ్యవస్థ మారుతుందని, సినిమాలో సాయికుమార్ చెప్పినట్లుగా కనిపించని నాల్గవ సింహమేరా పోలీస్ అన్నట్లుగా పనిచేస్తారన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు .

పార్లమెంట్ సభ్యుడిని కొట్టినా కూడా దిక్కు లేదని, ప్రభుత్వం మారిన కూడా ఉన్నతాధికారులను పిలిచి విచారించడంలో ఎందుకు ముఖ మాటపడుతున్నారో అర్థం కావడం లేదని రఘురామకృష్ణం రాజు విస్మయాన్ని వ్యక్తం చేశారు. రవ్వంత ఆలస్యం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్షేత్రస్థాయిలో విచారణ జరిపించి చర్యలు తీసుకుంటారన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.



తాడికొండ మండలం మోతడక గ్రామంలో బుధవారం నిర్వహించిన పల్లె పండుగ – గ్రామ పంచాయితీ వారోత్సవాల్లో కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి తాడికొండ శాసన సభ్యుడు తెనాలి శ్రావణ్ కుమార్, గుంటూరు ఆర్డిఓ శ్రీనివాస రావుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ నిధులతోనే కాకుండా 15 వ ఆర్థిక ప్రణాళికా నిధులతో కూడా అన్ని అభివృద్ధి పనులు గ్రామాల్లో చేపడుతున్నట్టు తెలిపారు.

## ‘సాగర్’కు వరద పోటు!

**మాచర్ల, మహానాడు:** నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు మరోసారి వరద ఉద్ధృతి పెరిగింది.సాగర్ ప్రాజెక్టు 8 క్రస్టు గేట్లను ఐదు అడుగుల మేర పైకి ఎత్తి 64,800 క్యూసెక్కుల నీటిని అధికారులు దిగువకు విడుదల చేస్తున్నారు. సాగర్ జలాశయానికి 1,08,782 లక్షల క్యూసెక్కుల వరదవస్తుండగా, అదే ఇన్‌ఫ్లోను ఔట్ ఫ్లోగా దిగువకు వదిలేస్తున్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 17, అక్టోబర్ 2024






### లైకా ప్రొడక్షన్‌పై మోహన్ లాల్ భారీ చిత్రం

## L2 ఎంపురాన్'

'లూసిఫర్' 2019లో విడుదలై బ్లాక్ బస్టర్ విజయాన్ని సాధించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈ చిత్రానికి సీక్వెల్‌గా 'L2 ఎంపురాన్' రాబోతోంది. స్టార్ హీరోలతో భారీ బడ్జెట్ చిత్రాలను నిర్మించే చిత్ర నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ని నిర్మిస్తోంది మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్ హీరోగా రాబోతోన్న ఈ చిత్రంలో సౌత్ స్టార్‌లు నటిస్తున్నారు. తొలి భాగం హిట్ కావటంతో సినిమాపై ఎలాంటి అంచనాలున్నాయో ముందుగానే అంచనా వేసిన మేకర్స్ ఎక్స్‌పెక్టేషన్స్‌ను మించేలా సినిమాను నిర్మిస్తున్నారు. మోహన్ లాల్, వెర్సటైల్ యాక్టర్, డైరెక్టర్ పృథ్వీరాజ్ సుకుమార్ కాంబినేషన్‌లో రానున్న మూడో చిత్రం కావటంతో అభిమానుల్లో అంచనాలు ఆకాశన్నంటాయి.

మోహన్‌లాల్ పుట్టినరోజు సందర్భంగా L2 ఎంపురాన్'లో ఖురేషి అబ్రమ్‌గా సూపర్‌స్టార్ లుక్‌ను విడుదల చేయగా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇక ఇప్పుడు పృథ్వీరాజ్ సుకుమార్ బర్త్ డే సందర్భంగా ఆయన పాత్రకు సంబంధించిన ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేశారు. ఈ చిత్రంలో ఖురేషి అబ్రమ్‌కు రైట్ హ్యాండ్‌లా జయేద్ మసూద్ పాత్రలో పృథ్వీరాజ్ సుకుమార్ కనిపించనున్నారు.
తాజాగా రిలీజ్ చేసిన జయేద్ మసూద్ కారెక్టర్ ఫస్ట్ లుక్ అందరినీ ఆకట్టుకునేలా ఉంది.




### 'అఖండ 2 తాండవం'

## ఘనంగా ప్రారంభం

ఇండియన్ సినిమాలో మోస్ట్ క్రేజీయస్ట్ కాంబినేషన్- గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను -సింహ, లెజెండ్, అఖండ తో హ్యాట్రిక్ బ్లాక్ బస్టర్స్ అందుకున్న తర్వాత నాల్గవసారి కలిసి పని చేయనున్నారు. వీరి కాంబినేషన్ లో వచ్చిన ప్రతి చిత్రం అంచనాలను మించింది, నందమూరి బాలకృష్ణకి బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది. ముఖ్యంగా వారి గత చిత్రం 'అఖండ' చాలా బాక్సాఫీస్ రికార్డులను బద్దలు కొట్టింది. హిందీ డబ్బింగ్ వెర్షన్ ఉత్తరాది ప్రేక్షకుల నుంచి అద్భుతమైన ఆదరణ పొందింది. ఎం తేజస్విని నందమూరి సమర్పకురాలిగా 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట నిర్మించనున్న న్యూ మూవీ ఎబాలయ్య,బోయపాటి4 అఖండ చిత్రానికి సీక్వెల్, దీనికి అఖండ 2 అని టైటిల్ పెట్టారు. ఇది బాలకృష్ణ, బోయపాటి ఇద్దరికీ మేడిన్ పాన్ ఇండియా మూవీ. అద్భుతంగా డిజైన్ చేసిన టైటిల్ పోస్టర్ డివైన్ ఎలిమెంట్స్ తో ఆకట్టుకుంది. టైటిల్ ఫాంట్ స్ఫటిక లింగం, ఒక శివ లింగాన్ని కలిగి ఉంది, ఇది డివైన్ ఇంపార్టెన్స్ ని సూచిస్తుంది. టైటిల్‌తో పాటు పవర్ ఫుల్ క్యాప్షన్- తాండవం, రెండు దమరుకంలు చుట్టుముట్టబడి, శివ నృత్యాన్ని సూచిస్తున్నాయి. బ్యాక్ డ్రాప్ లో హిమాలయాలు భక్తి వాతావరణాన్ని ఎలివేట్ చేస్తున్నాయి. టైటిల్ పోస్టర్ సీక్వెల్ మరపురాని గూస్‌బంప్- మూమెంట్స్ తో ఎపిక్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందిస్తోందని సూచిస్తుంది. మొత్తం కోర్



టీమ్, పలువురు అతిథుల సమక్షంలో అఖండ 2 ఘనంగా ప్రారంభమైయింది. ముహూర్తం షాట్‌కు తేజస్విని కెమెరా స్విచాన్ చేయగా, బ్రాహ్మణి క్లాప్ కొట్టారు. ముహూర్తం షాట్ కు బాలకృష్ణ పవర్ ఫుల్ డైలాగ్ చెప్పారు. అఖండలో హీరోయిన్ గా నటించిన ప్రగ్యా జైస్వాల్ ఈ సీక్వెల్‌లో పార్ట్ అయ్యారు, గ్రాండ్ లాంచ్ వేడుకకు హాజరయ్యారు.





## అల్లు అర్జున్ కోసం 1750 కిలోమీటర్లు సైకిల్‌పై ప్రయాణం

సినీ తారలకు అభిమానులు వుండటం అనేది సర్వసాధారణం. అయితే కొంత మంది అభిమానించడంతో పాటు తమకు మనసుకు నచ్చిన తారలను ఆరాధిస్తుంటారు. సినిమాలో వాళ్ల నటనతో పాటు వ్యక్తిగత జీవితంలో వాళ్ల మనసు, మంచితనం కూడా దీనిపై ఆధారపడి వుంటుంది. ఇలా ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్‌కు కేవలం అభిమానులే కాదు ఆర్మీతో పాటు ఆయనన విపరీతంగా ఆరాధించే వాళ్లు కూడా వున్నారు. ఇక పుష్ప-2 చిత్రంతో భారతదేశంతో పాటు ఇతర దేశాల్లో కూడా అల్లు అర్జున్ నటనకు ఫిదా అయిపోయి ఆయనకు అభిమానులుగా మారారు. పుష్ప చిత్రంతో తగ్గేదెలే అంటూ ఆయన మేనరిజం స్వాగ్‌కు అందరూ పడిపోయారు. ఇలా అల్లు అర్జున్‌ను అమితంగా ఇష్టపడే ఓ ఉత్తరప్రదేశ్ అభిమాని ఉత్తర ప్రదేశ్‌లోని అలీఘర్ నుండి ఐకాన్‌స్టార్‌ను కలవడానికి సైకిల్‌పై 1750 కిలోమీటర్లు ప్రయాణించి అల్లు అర్జున్‌ను చేరుకున్నాడు.

## డిసెంబర్ 21న 'మ్యాజిక్'


ఒక వైపు భారీ సినిమాలను రూపొందిస్తూనే, మరోవైపు యువ ప్రతిభను ప్రోత్సహిస్తూ వైవిధ్యభరిత చిత్రాలను అందిస్తూ ఘన విజయాలను సాధిస్తోంది ప్రముఖ నిర్మాత సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్. 'జెర్సీ' ఫేమ్ గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో 'మ్యాజిక్' అనే సినిమాను సితార రూపొందిస్తోంది. ఈ మ్యూజికల్ డ్రామాలో ఎందరో నూతన నటీనటులు నటిస్తున్నారు. ఈ చిత్రంతో ప్రేక్షకులకు మరపురాని థియేట్రికల్ అనుభూతిని అందించడానికి ప్రముఖ సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు. 'మ్యాజిక్' చిత్రానికి సంగీత సంచలనం అనిరుధ్ రవిచందర్ స్వరకర్తగా వ్యవహరిస్తున్నారు.



అనిరుధ్ పుట్టినరోజు సందర్భంగా, నిర్మాతలు చిత్ర విడుదల తేదీని ప్రకటించారు. క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 21, 2024న ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు నిర్మాతలు తెలిపారు. ఈ సందర్భంగా విడుదల చేసిన పోస్టర్ ఎంతో సృజనాత్మకంగా ఉంది. తమ కాలేజీ ఫెస్ట్ కోసం సొంతంగా ఒక పాటను స్వరపరచడానికి నలుగురు టీనేజర్లు చేసే ప్రయత్నం చుట్టూ ఈ కథ తిరుగుతుంది. ఈ సినిమాలో యువతను ఆకట్టుకునే అంశాలు ఎన్నో ఉన్నాయి.

## 'గగన మార్గన్' ఫస్ట్ లుక్

నటుడిగా, దర్శకుడిగా, లిరిసిస్ట్‌గా, సంగీత దర్శకుడిగా తన సత్తాను చాటుకున్నారు విజయ్ ఆంటోని. మల్టీ టాలెంటెడ్ అయిన విజయ్ ఆంటోనీ డిటెక్టివ్ ఫిక్షన్ ప్రపంచంలోకి అందరినీ తీసుకెళ్లేందుకు గ్రిప్పింగ్ మర్డర్ మిస్టరీ-క్రైమ్ థ్రిల్లర్‌తో రాబోతున్నారు. విజయ్ ఆంటోని ఫిలింస్ కార్పొరేషన్ బ్యానర్‌పై మీరా విజయ్ ఆంటోని సగర్వంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి లియో జాన్ పాల్ దర్శకత్వం వహించారు. ఈ మూవీ టైటిల్‌ను తాజాగా రివీల్ చేశారు. 'గగన మార్గన్' అంటూ రిలీజ్ చేసిన టైటిల్ పోస్టర్ అందరినీ ఆకట్టుకుంటోంది. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో విజయ్ ఆంటోని రెండు రకాలుగా కనిపించారు. గాయపడి ఇంటెన్స్ లుక్‌లో కనిపించిన విజయ్ లుక్ కొత్తగా ఉంటే.. నీటి అడుగు బాగాన ఉన్న వ్యక్తి పోస్టర్ కూడా ఇందులో కనిపిస్తోంది. "అట్టకత్తి", "బీడ", "సూదు కవ్వుం", "ఇంద్రు నేత్ర నాళై", "తేకడి", "ముండాసుపట్టి", "కదలుం కాదందు పోగుం", "ఏ1", "మాయవన్" వంటి చిత్రాలకు ఎడిటర్‌గా పేరు తెచ్చుకున్న లియో జాన్ పాల్.. 'గగన మార్గన్'తో దర్శకుడిగా పరిచయం కాబోతున్నారు.



### 'మెకానిక్ రాకీ' అక్టోబర్ 20న

## ట్రైలర్ లాంచ్

మాస్ కా దాస్ విశ్వక్ సేన్ మోస్ట్ ఎవైటెడ్ మాస్ యాక్షన్, కామెడీ ఎంటర్‌టైనర్ 'మెకానిక్ రాకీ'తో అలరించడానికి రెడీగా వున్నారు.

రవితేజ ముళ్లపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని రామ్ తాళ్లూరి ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై నిర్మిస్తున్నారు. మేకర్స్ 'మెకానిక్ రాకీ' ట్రైలర్ అప్‌డేట్ ఇచ్చారు. ఈ నెల 20న ట్రైలర్ లాంచ్ చేస్తున్నట్లు అనౌన్స్ చేశారు.

ఈ హైలీ యాంటిసిపేటెడ్ మూవీ ఇంట్రస్టింగ్ టీజర్‌తో చాలా క్యూరియాసిటీని క్రియేట్ చేసింది. జేక్స్ బిజోయ్ కంపోజ్ చేసిన మొదటి రెండు పాటలకు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. మీనాక్షి చౌదరి, శ్రద్ధా శ్రీనాథ్ ఈ చిత్రంలో హీరోయిన్స్‌గా నటిస్తున్నారు.





## చిన్న హీరోతో సమంత

టాలీవుడ్‌లో స్టార్‌డమ్‌ను అందుకుని నేషనల్ వైడ్‌గా ఫాలోయింగ్‌తో పాటు మార్కెట్ పరంగా ఎఫెక్ట్‌ను చూపించిన హీరోయిన్లు చాలా తక్కువ మందే ఉన్నారు. అలాంటి వారిలో టాలెంటెడ్ లేడీ సమంత రూత్ ప్రభు ఒకరు. చూపు తిప్పుకోకుండా చేసే అందంతో పాటు మైమరపించే నటనతో మెప్పించిన ఈ భామ.. స్టార్‌గా మారిన తర్వాత మరింతగా దూసుకెళ్లింది. సమంత రూత్ ప్రభు చాలా కాలం పాటు ఏకధాటిగా సినిమాలు చేస్తూ వచ్చింది. అయితే, ఈ మధ్య కాలంలో మాత్రం ఆమె సెలెక్టెడ్‌గానే స్క్రిప్టులను ఎంపిక చేసుకుంటోంది. మరీ ముఖ్యంగా ఈ బడా హీరోయిన్ లేడీ ఓరియెంటెడ్ చిత్రాల్లో నటిస్తోంది. చివరిగా సమంత 'ఖుషి' వచ్చి మెప్పించింది. ఈ చిత్రం ఆశించిన రీతిలో విజయాన్ని అందుకోకపోవడంతో ఆమెకు నిరాశే ఎదురైంది. ప్రస్తుతం సమంత రూత్ ప్రభు మయోసైటిస్ అనే అరుదైన వ్యాధితో బాధపడుతోన్న సంగతి తెలిసిందే. ఈ కారణంగానే సినిమాలు కూడా నెమ్మదిగా చేస్తోంది. ఇప్పుడు ఆమె నటించిన 'సిటాడెల్: హనీ బన్నీ' మాత్రం స్ట్రీమింగ్‌కు సిద్ధం అవుతోంది. ఇటీవలే సమంత రూత్ ప్రభు 'ట్రలాల మూవింగ్ పిక్చర్స్' అనే ప్రొడక్షన్ హౌస్‌ను ప్రారంభించింది. తద్వారా నిర్మాతగా బిజీ అయ్యేందుకు రెడీ అవుతున్నట్లు తెలిపింది. 'ఖుషి' తర్వాత చాలా గ్యాప్ తీసుకున్న సమంత రూత్ ప్రభు తన సొంత బ్యానర్‌లోనే 'మా ఇంటి బంగారం' అనే సినిమాను ప్రకటించింది. ఇందులో ఆమె లీడ్ రోల్ కూడా చేయబోతున్నట్లు వెల్లడించింది. దీనితో పాటు సమంత ఇప్పుడు మరో చిత్రాన్ని కూడా నటిస్తూ నిర్మించబోతున్నట్లు తెలిసింది. ఇప్పటికే దీనికి సంబంధించిన చర్చలు కూడా ముగిసినట్లు టాక్ వినిపిస్తోంది. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన రాబోతుందట. సమంత రూత్ ప్రభు హీరోయిన్‌గా నటించబోయే కొత్త సినిమాలో టాలీవుడ్ టాలెంటెడ్ యంగ్ యాక్టర్ ప్రియదర్శి హీరోగా నటించబోతున్నాడట.



Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144

డిజిటల్ న్యూస్ పేపర్ | గురువారం 17, అక్టోబర్ 2024

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

### డిజిటల్ మీడియాలో ..

# జయహో "మహానాడు"

# 2,03,132

## ఈ-పేపర్ పాఠకులకు సగర్వంగా సవినయంగా సెల్యూట్



మార్చి 1న ప్రారంభమైన మన
మహానాడు ప్రస్థానంలో కలిసి నడుస్తున్న
మా అభిమాన పాఠకుల
అనుబంధానికి వందనం





సీనియర్ జర్నలిస్ట్
మార్తి సుబ్రమణ్యం
సంపాదక సారథ్యంలో





బోడెపూడి సుబ్బారావు (BSR)
సారథ్యంలో

